


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 11 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 22


విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం

మంత్రి కొండా సురేఖ

వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేత

# ప్రతి పేద ఇంటికి ఇందిరమ్మ ఇళ్లు



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య:** ప్రతి పేద ఇంటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, విడతలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు. బుధవారం వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న

మిగతా 2లో..



## అదను దాటుతోంది

# యూరియా ఏది!

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో యూరియా కష్టాలు తీరడం లేదు. రైతులు పెద్ద ఎత్తున బారులు తీరుతూనే ఉన్నారు. సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఉమ్మడి జిల్లా లో ఉదయం నుండి కర్షకులు ఎరువుల కోసం వరుసలో నిల్చుని ఎదురు చూస్తున్నారు. బుధవారం కూడా ఉమ్మడి జిల్లాలో యూరియా కోసం రైతులు తంటాలు పడ్డారు. సరైన సమయంలో వర్షాలు కురియడంతో పత్తి, వరి , పండ్ల తోటలకు యూరియా అవసరం. ఆయకట్టు ప్రాంతంలో వరి తో పాటు పత్తికి యూరియా వేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. వరి కి యూరియా అవసరం అధికంగా ఉంది. అందరికి ఒకేసారి యూరియా అవసరం

మిగతా 2లో..

- ఓ బస్తా ఇస్తారా!
- యూరియా కోసం ఆందోళనలు
- దిగుబడి పై ప్రభావం చూపుతుందని రైతుల ఆందోళన
- అర్ధరాత్రి కూడా పీఏసిఎస్ వద్ద పడిగాపులు
- వ్యవసాయాధికారుల పై రైతులు గరం గరం



అవినీతికి అడ్డాగా మారిన

## తాడ్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం!

7 లో




15 లక్షల వరకు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లాయి అంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు

యూరియా బస్తాల కోసం.. ఫర్టిలైజర్ షాపు ఖాతా నుండి నేరుగా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్

ఎక్కువ ధరకు యూరియా అమ్మకాలు

ఇప్పటికే పలుమార్లు కలెక్టర్ కు ఫిర్యాదు అయినా మారని తీరు

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపిలో ప్రమాదం

వాటర్ సంపులో పడి ప్రమాదవశాత్తు ఆర్టిజన్ కార్మికుడు మృతి

5 లో





సూర్య




## పేద మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలి

### రెనోవా బన్ను క్యాన్సర్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో అతిపెద్ద రెండో నగరమైన వరంగల్, హనుమకొండ, కాజీపేట లో అత్యాధునిక సౌకర్యాలతో మెరుగైన వైద్య సదుపాయాలు ఏర్పాటు జరుగుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ములుగు రోడ్డు వద్ద నూతనంగా నిర్మించిన రెనోవా బన్ను క్యాన్సర్ దవాఖానను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , డాక్టర్ గోదా విష్ణు వర్ధన్, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ వి శ్రీనివాస్ రావు




లు ముఖ్య అతిథులుగా హాజరై హాస్పిటల్ ప్రారంభించారు.నూతన మెడికల్ విధానంతో వస్తున్న రెనోవా బన్ను యాజమాన్యం పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను అందించేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చారు. దవాఖానాలో ఏర్పాటు చేసిన సరికొత్త సాంకేతిక ఈ సందర్భంగా పరిశీలించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉందన్నారు. ప్రభుత్వ దవాఖానలతో పాటు ప్రైవేట్ దవాఖానల్లో ఆరోగ్యశ్రీ సేవలను మరింత విస్తృతం చేస్తామని ముఖ్యమంత్రి వైద్యరంగంలో నూతన ఒరవడి సృష్టించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపట్టిందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో వైద్యరంగంలో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ కొత్త దవాఖానాల ద్వారా స్థానికులుగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం, స్థానిక వైద్యులే ఈ హాస్పిటల్ సమూహంగా నడిపించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వైద్య రంగంలో ప్రభుత్వ ఆలోచన,ప్రైవేటు ఆసుపత్రుల ఆలోచన ఒక్కటే అని అందుబాటు మెరుగైన వైద్య సేవలను అందించడమే అని పేర్కొన్నారు. డాక్టర్ నాయిని గోదా మాట్లాడుతూ మన ప్రాంత యువ వైద్యులను భాగస్వామ్యం చేస్తూ దవాఖాన ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. నేను వైద్య వృత్తిలో ఉన్న తరుణంలో మెరుగైన సాంకేతికతను తీసుకువరావడం గొప్ప పరిణామం అన్నారు. ప్రారంభ దశలోనే పేద ప్రజలకు వరప్రదాయినిగా నిలిచి ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులో ఉండటం పేద ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు. హనుమకొండ నగరంలో ఇప్పటికే ప్రభుత్వం ఘననీయమైన అభివృద్ధి చేస్తూన్నప్పటికీ కార్పొరేట్ ఆసుపత్రుల అభివృద్ధి చెందడం స్థానికంగా హైదరాబాదు తరహా వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. వరంగల్ నగరంలో క్యాన్సర్ వ్యాధికి నూతన వైద్య పరికరాలతో అందుబాటులో రావడం ద్వారా రోగులకు మరింత చేరువ అవుతుందని అన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ ,డైరెక్టర్ లు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదను దాటుతోంది...యూరియా ఏది!



మొదటి పేజీ తరువాయి..

కావడంతో డిమాండ్ కు తగ్గట్టుగా సరఫరా లేకపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. చివరకు అర్ధరాత్రి యూరియా కోసం పిఏసిఎస్ కేంద్రాల వద్ద పడుకోవాల్సిన దుస్థితి దాపురించిందని రైతులు వాపోతున్నారు.

ఆందోళన, ధర్నాలు...

ప్రస్తుతం పంటలకు అవసరమైన యూరియా కోసం రైతులు పిఏసిఎస్, ఆగ్రోస్, షాపుల వద్ద బారుతు దిరుతున్నారు. ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏదో మండలాలలో రైతులు ఆందోళనలు,





రాస్తారోకోలు చేస్తున్నారు. ఏటేటా యూరియా కోసం డిమాండ్ పెరుగుతూ వస్తోంది. పంటల సాగులో రసాయన ఎరువుల పైనే పూర్తిగా ఆధారంగా పంటలు సాగవుతున్నాయి. వరి, పత్తి ఎదుగుదల, మొక్క బలంగా ఉండేందుకు ఈ ఎరువును బస్తాల కొద్ది వాడుతున్నారు. ఈ ఏడాది వినియోగం పెరగడంతో రైతులు యూరియా కోసం బారులు తీరుతున్నారు. పోలీసుల జోక్యంతో పంపిణీ చేయాల్సి వస్తోంది. యూరియా సరఫరా పంపిణీ లో వ్యత్యాసం రైతుల నుంచి విపరీత డిమాండ్ తో స్టాక్ వచ్చినప్పటికి సరిపోవడం లేదు.

# ప్రతి పేద ఇంటికి ఇందిరమ్మ ఇళ్లు

మొదటి పేజీ తరువాయి..

లబ్ధిదారుడికి ఐదు లక్షలు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతుందన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి సురేఖ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్,





200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారన్నారు. అటు వంటి పేద వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి నిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడొద్దుల్లా ముందుకు తీసుకెళుతున్నారని మంత్రి సురేఖ తెలిపారు.

# గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్: జిల్లాలో అంగ న్వాడి కేంద్రాలు, గ్రామ పంచాయతి భవనాల నిర్మాణ పనుల్లో వేగం పెంచా లని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.బుధవారం ఐడిఓసి కార్యాల యంలో రెవెన్యూ, పం చాయతీ రాజ్ ఇంజినీరింగ్, మ హిళా సంక్షేమ, డిపిఓ, డిఆర్డీఓ, టీడబ్ల్యూ ఐడిసిలతో అంగన్ వాడి, గ్రామ పంచాయతి భవ నాల నిర్మాణ ప్రగతిని సమీక్షిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవ నాల నిర్మాణం లోపాలు లేకుండా నాణ్యతతోపాటు వేగం కూడా పెంచాలని సూచించారు. పనుల పురోగతి వివరాలను సంబంధిత ఇంజినీరింగ్ అధికా రులను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణంలో వేగం పెంచాలని, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. భవన నిర్మాణ పనులు పూర్తయ్యే లా కృషి చేయాలని స్పష్టంచేశారు. పంబాపూర్



ప్రాథమిక పాఠశాల అవరణ లో అంగన్ వాడి భవన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం జరగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్ వాడి, వైద్య, పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డివిజనల్ పంచాయతి అధికారి వీరభద్రయ్య, టిజి డబ్ల్యూఐడిసి డిఈ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజానికి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్: నేటి సమాజానికి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ నేటి తరాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమాన త్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు

### జ్యోతి ప్రజ్వలన, నివాళులు అర్పించిన అధికారులు,పలు రాజకీయ పార్టీల నాయకులు ఫౌండేషన్ సభ్యులు

ఏటూరునాగారం, సెప్టెంబర్10 ( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం మండల కేంద్రం లోని వై జంక్షన్ వద్ద వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర బుధవారం 40 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముం దుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం స్థానిక సిఐ అనుముల శ్రీనివాస్,ఎస్సై రాజ్ కుమార్ చేతుల మీదుగా నిర్వహించి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ,నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. పలు రాజకీయ పార్టీలనాయకులు,అధికారులు,ఐలమ్మ మెమోరియల్ ఫౌండేషన్ సభ్యులు, రజక సంఘం సభ్యులు, మహిళలు,ఆయా కుల సంఘాల పెద్దలు కూడా నివాళులుఅర్పించి,అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్ మాట్లాడుతూ వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ చేసిన పోరాటం గూర్చి సవివరంగా సమావేశంలో వివరించారు. అలాగే సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ భూమి



కోసం,భుక్తి కోసం,దోపిడీ, అణిచివేత, ఎట్టి చాకిరీ విముక్తి కోసం,తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటాన్ని మనం స్ఫూర్తిగా తీసుకొని




ఈరోజు ఘనంగా స్మరించువడం, నివాళులు అర్పించుకోవడం సంతోషదా యకంగా ఉందని అన్నారు.అలాగే విగ్రహ ప్రతిష్టాపకులు చల్ల గురుగుల చలపతి మాట్లాడుతూ ఐలమ్మ సేవలను కొనియాడారు.26 న ఐలమ్మ జయంతి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ పి వో జె. సంజీవరావు విచ్చేయగా ఆయన కూడా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఏపీవో వసంతరావు, ఎస్సై రాజ్ కుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్, బి సి వెల్ఫేర్ అధికారిని రేణుక,డిప్యూటీ తహశీల్దార్ రాహుల్ చంద్ర వర్మ, ఆర్ ఐ కిరణ్,ఫౌండేషన్ అధ్యక్షుడు ముక్కెర లాలయ్య, కోశాధికారి ముక్కెర భిక్షపతి, ప్రధాన కార్యదర్శి పర్వతాల ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, దయాకర్, సురేష్, నాగభూషణం, సాయిబాబా ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, శివాలయం



చైర్మన్ ప్రసాద్ పలువురు రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాల మంజూరు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్:జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని,ప్రాధాన్య రంగాలకి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి బ్యాంక్ అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో బ్యాంక్ మేనేజర్లు, వివిధ బ్యాంక్ కంట్రోలర్లతో కలిసి బ్యాంక్ రుణాల వివరాలు, ప్రభుత్వ పథకాల అనుసంధానంపై సమీక్ష నిర్వహిస్తూ డీసీసీ-డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్తో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశంలో పాల్గొని బ్యాంకుల ద్వారా ప్రభుత్వ పథకాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. అలాగే కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహిళా సంఘాలకు మరింత రుణాలును అలాగే ముద్ర, గృహ, పీఎం స్వనిది రుణాలను ఇవ్వాలని సూచించారు. మున్సిపాలిటీ లెవల్ లో మేళా లను నిర్వహించి వీధి వ్యాపారులకు వారి జీవనోపాధికై ఆర్థిక భరోసా ని అందించాలన్నారు. పీఎం కుసుం, ఇందిరా మహిళా శక్తి వంటి పథకాల అమలులో బ్యాంకులు సహకరించాలని ఆదేశించారు. జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ 2025-26 ప్రకారం మొత్తం లక్ష్యం రూ. 5432.14 కోట్లు కాగా, జూన్ 2025తో ముగిసిన త్రైమాసికంలో రూ.1206.88 కోట్లు సాధించనట్లు తెలిపారు. పంట రుణాల కింద రూ.398.18 కోట్లు,మహిళా సంఘాలకు రూ.107.41 కోట్ల రుణాలు ,వ్యవసాయ రుణాలు మొత్తం రూ.757.63 కోట్లు, ప్రాధాన్య రంగ రుణాలు రూ.897.83 కోట్లు, అప్రాధాన్యత రంగానికి రూ.309.05 కోట్లు మంజూరయ్యారన్నారు. బ్యాంక్ ల పరిధిలోఎన్ఎఫ్బిఎస్ పథకం మీద విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జిల్లా లో చేపట్టే వివిధ సామజిక కార్యక్రమాలల్లో బ్యాంక్ అధికారులు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. సమావేశంలో డీఆర్డీవో వసంత, ఎల్డీఎం మూర్తి, ఆర్బిఐ ఏజీఎం యశ్వంత్ సాయి, నాబార్డ్ ఏజీఎం రవి, డీఏఓ అంబికా సోనీతో పాటు వివిధ బ్యాంకుల, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భద్రకాళి దేవాలయ మాఢ వీధుల

# నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### భద్రకాళి దేవాలయం మాఢ వీధుల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్

హనుమకొండ, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ లోని భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనుల పురోగతిని కుడా, దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. కాగా అంతకుముందు భద్రకాళి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ముందు, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సూచించారు. వచ్చేనెల దసరా నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి దర్శన నిమిత్తం వస్తుంటారు కాబట్టి అందుకు తగిన ఏర్పాట్లను చేయాలన్నారు. అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఆలయం ముందు, పార్కింగ్ స్థలాల్లో ఉన్న షాపులను పక్కకు మార్చాలని పేర్కొన్నారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు.



కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, భద్రకాళి దేవాలయ ఈవో రామల సునీత, ఏసీపీ సత్యనారాయణ, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, భద్రకాళి దేవాలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, భద్రకాళి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రవణ్ కుమార్ రెడ్డి, వీరన్న, పూర్ణ చందర్, స్రవంతి, సతీష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హనుమకొండలోని వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద రానున్న బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ స్థల పరిశీలన చేశారు. ఏర్పాట్ల సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.





# విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరుస్తాం

### ప్రహరి నిర్మాణం, డ్యుయల్ డెస్క్ల ఏర్పాటుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### గాంధీనగర్ జ్యోతిబాపూలే వసతి గృహం ఆకస్మిక తనిఖీ

### విద్యార్థులతో మమేకమై వివరాలు తెలుసుకున్న కలెక్టర్



గణపురం రూరల్ సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరుస్తామని బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలనే తపనతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం గణపురం మండలం, గాంధీ నగర్ లోని మహాత్మా జ్యోతి బాపూలే బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై ముచ్చటించారు. విద్యార్థుల హాజరు, పాఠ్యాంశాలపై అవగాహన, సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నిర్వహణను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 10 వ తరగతి విద్యార్థులతో మమేకమై ఎలా ఉన్నారు, బాగా చదువుతున్నారా, ఉదయం ఏమి తిన్నారు, ఆహారం బావుంటుందా, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఆటలు ఆడుతున్నారా అంటూ ఆరా తీశారు.పాఠశాలలో విద్యార్థుల విద్య, భోజన, పాఠశాల వాతావరణం, బోధన విధానాలను కలెక్టర్ సమీక్షించారు. విద్యార్థుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా ప్రహరి నిర్మాణం, డ్యుయల్



డెస్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిద్దేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని ప్రతిభను పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు భద్రపరచే గదులను పరిశీలించారు. వంట సామాన్లు భద్రపరిచేందుకు ఇనుప కేజ్ ఏర్పాటు



చేయడం బావుందని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కుమారస్వామి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఎస్ ఓ స్వప్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వీర నారీ చాకలి ఐలమ్మ కు ఘన నివాళులు

**న్యూ శాయంపేట కూడలిలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద తదితరులు**



హనుమకొండ, సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: వీరనారీ చాకలి(చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని హనుమకొండ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ న్యూ శాయంపేట కూడలి సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాచిదేవ ట్రస్ట్ భవన్ లో



ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే, కలెక్టర్లు, అధికారులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పలువురు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, బస్వరాజ్ కుమార్, చీకటి శారద ఆనంద్, మాచిదేవ ట్రస్ట్ మధు చందర్, వరంగల్ ఉమ్మడి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి చిట్యాల భిక్షపతి, కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





## కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపిలో ప్రమాదం

**వాటర్ సంపులో పడి ప్రమాదవశాత్తు ఆర్టిజన్ కార్మికుడు మృతి**

గణపురం, రూరల్ సెప్టెంబర్10 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ శివారులోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపి లో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో భూపాలపల్లి మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన తూండ్ల సురేష్ (34) వాటర్ సంపులో పడి మృతి చెందాడు. ప్రమాద ఘటన వవిషయమైగణపురం ఎస్ఐ రేఖ అశోక్ కథనం ప్రకారం గత 15 సంవత్సరాలుగా చెల్పూర్ కేటీపిపి లో గ్రేడు ఆర్టిజన్ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో సురేష్ నైట్ షిఫ్ట్ డ్యూటీ చేయడానికి వెళ్లిన క్రమంలో డ్యూటీలో భాగంగ రాత్రి సమయంలో వాటర్ సంపు లోని వాటర్, బాటం యాష్ లెవెల్ చూస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ వాటర్ సంపు లో పడి మృతి చెందడం జరిగిందని. ఎస్ఐ తెలిపారు మృతునికి ఈత రాకపోవడంతో మృతి చెందాడని మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు ప్రారంభించారు. సురేష్ కు కుమారుడు కుమార్తె ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ బాధ్యత ఉపాధ్యాయులదే

**ఉపాధ్యాయులే మార్గదర్శకులు**

**శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి**

**ప్రయివేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య**

**జీవితం లో ఉన్నత స్థానం గురువుకే**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్: బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అదనపు కలెక్టర్, డి ఈ ఓ పింకేష్ కుమార్,₹ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందన్నారు. విద్య ప్రమాణలను పెంచడం లో ఉపాధ్యాయులు



అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాల లను పరిరక్షించే బాధ్యత ఉపాధ్యాయుల చేతిలో ఉందని తెలిపారు. వచ్చే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా కు మొదటి స్థానం వచ్చేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కష్ట పడాలన్నారు. గుణత్మక విద్య అందించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు అప్ డేట్ అవ్వాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తామని, విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదన్నారు. అన్ని స్థాయిలో విద్యార్థులను గైడ్ చేస్తూ,వారి భవిష్యత్ కి బంగారు బాటలు వేయాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం లో జిల్లా లోని అందరూ ఉపాధ్యాయులు కష్ట పడుతున్నారన్నారు. దేశ, రాష్ట్ర స్థాయి లో జిల్లా కి వచ్చిన పేరును కాపాడుతూ మున్ముందు మరిన్ని అంశాలలో జిల్లాను ముందంజ లో నిలబడేలా ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలని తెలిపారు. వివిధ అంశాలలతో రూపొందించిన దిక్సూచి కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తే జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు గణనీయంగా పెరుగుతుందన్నారు. ప్రి ప్రైమరీ స్కూల్ నుండి మొదలుకొని అన్ని స్థాయిల్లో విద్య ను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం దిశా నిర్దేశం చేస్తుందన్నారు. అదనపు కలెక్టర్, డి ఈ ఓ పింకేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఏఎస్ లో కలెక్టర్ ప్రత్యేక దృష్టి వల్ల జిల్లా టాప్ 50 లో స్థానం సంపాదించడం జరిగిందన్నారు. విద్యా వ్యవస్థ ను బలోపేతం చేసేందుకుదిక్సూచి లాంటి కార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం , అలాగే అంతర్జా తీయ అక్షరాస్యత దినోత్సవం సందర్బంగా నిర్వహించిన పోటి ల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు



కార్యక్రమం లో ఆర్డీఓ గోపీరామ్, ఏడి సత్యనారాయణ మూర్తి, అభి గౌడ్,మహాత్మా గాంధీ హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకుడు గంటా రవీందర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, వివిధ యూనియన్ లకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల ఇటుక గోస

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇటుక దందా**

**పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ అధికారులు**

**లబో దిబో అంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు**

**ఒక ట్రిప్పు ట్రాక్టర్ ఇటుక కు రూ.19000 పైచిలుకే**

**ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధితులు**



తొర్రూర్ సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా ఇటుక దందా కొనసాగిస్తున్న ఇటు రెవిన్య అధికారులు గానీ అటు మైనింగ్ అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నెత్తి నోరు కొట్టుకుంటున్నారు. ఒక ట్రాక్టర్ ఇటుక కావాలంటే 19వేల పైచిలుకు అమ్మకాలు జరుగుతుంటే అధికారులు చోద్యం చూడడం చర్చనీ అంశంగా మారింది. దీనంతటికి



అధికారుల అండదండలే కారణమా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తొర్రూర్ మండల పరిధిలో అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న భట్టి నిర్వాహకులు అధికారులకు మామూలు ఇవ్వడమే దీనికి కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి, కానీ స్థానిక ప్రజలు మాత్రం ఇది నిజమే అంటున్నారు. దీని మూలంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు మాత్రం 'మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు' చందంగా మారింది. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒక బృహత్తరమైన కార్యక్రమంగా చేపడుతుంటే, మరోవైపు అధికారులు ఇందిరమ్మ ఆకాంక్షకు చిల్లులు పడే విధంగా వ్యవహరించడం హాస్యాస్పదంగా మారింది. ప్రభుత్వ పథకాలను బాధ్యతగా ముందుకు నడపాల్సిన మండల అధికారులే ధరల నియంత్రణపై మౌనం వహించడం ప్రశ్నార్థకంగా మారింది. కానీ అధికారుల తీరు మాత్రం కంచ చేను మేస్తే కాపు ఎవరన్న చందంగా ఉండడం మూలంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టేవాళ్లు అప్పుల పాలు కావలసిన దుస్థితి కొనసాగుతుంది. కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై స్పందించి అక్రమ ఇటుక దందా నిర్వహిస్తున్న నిర్వాహకులపై దందాకు కొమ్ముకాస్తున్న అధికారుల పై తగు చర్యలు తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



## లబ్ధిదారులకు ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ అందజేయాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎల్ ఆర్ ఎస్**

**దరఖాస్తుల పురోగతి పై సమీక్ష**

వరంగల్ టౌన్ సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్ లో భాగం గా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలని నగర మేయర్ గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం మేయర్ ఛాంబర్ లో ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్స్ అందజేత పురోగతిపై టౌన్ ప్లానింగ్ అధికారులతో మేయర్ సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ నగర వ్యాప్తం గా 31 వేల దరఖాస్తులు స్వీకరించగా అందులో 50 శాతం దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, ఇంకా మిగిలియున్న దరఖాస్తులు పరిష్కరించి ప్రొసీడింగ్స్ అందజేయాల్సి ఉందని తెలిపారు. టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రతి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ప్రతిరోజు కనీసం క్షేత్ర స్థాయిలో 10 దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుదారునికి టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యక్తిగతం గా ఫోన్ ద్వారా సమాచారం అందజేసి క్షేత్ర స్థాయి లో సంబంధిత ప్లాట్ ను శుభ్రం చేసి పెట్టుకునేలా వారికి ఫోన్ ద్వారా ముందస్తుగా తెలియజేసి అనంతరం అధికారులు పరిశీలన చేసి ప్రొసీడింగ్స్ అందజేసేలా చూడాలని మేయర్ తెలిపారు. కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ,డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, సమ్మయ్య, ఏ సి పి లు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, టి పి ఎస్ లు, టి పి బిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన చల్లా



పరకాల, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పరకాల మాజీ జడ్పిటిసి సిలివేరు మొగిలిని బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మొగిలి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. మొగిలి కుటుంబానికి అన్నివిధాల ఆదుకుంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు.



# యూరియా పై రైతులకు ముందస్తూ సమాచారం ఇవ్వాలి



**జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 10,మేజర్ న్యూస్ (సూర్య): రానున్న రోజుల్లో వచ్చే యూరియా సమాచారం క్షేత్రస్థాయిలో ముందస్తు గా రైతులకు అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ కె. అనిల్ కుమార్, వ్యవసాయ, సహకార, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తాహసిల్దార్లతో ఇప్పటివరకు జరిగిన, రేపటి నుండి జరగబోయే యూరియా సరఫరా (పంపిణీ) పై తీసుకుంటున్న చర్యలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడు తున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు 25, వేల 800 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసామన్నారు.రేపు, తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి కేంద్రంలో రైతులకు కావాల్సిన త్రాగునీరు, టెంట్లు సౌకర్యాలు కల్పించాలని,అదనపు యూరియా కొనుగోలు కేంద్రాల కోసం సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదనలు సమర్పించాలని,పూర్తిస్థాయిలో సిబ్బంది ఉదయమే కేంద్రాలకు వెళ్లి వచ్చిన యూరియాను వేగంగా పారదర్శకంగా ఆన్లైన్, మిషన్ ద్వారా నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందిలు కలిగిస్తే సంబంధిత వారి పై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు స్వచ్ఛభారత్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఓ పురుషోత్తం,డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఏవో విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ సహకార , తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి అడ్డాగా మారిన తాడ్వాయి ప్రాథమిక
# వ్యవసాయ సహకార సంఘం...!

**15 లక్షల వరకు అక్రమార్కుల చేతుల్లోకి**

**వెళ్లాయి అంటూ కలెక్టర్ కు ఫిర్యాదు**

**యూరియా బస్తాల కోసం..**

**ఫర్టిలైజర్ షాపు ఖాతా నుండి నేరుగా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్**

**ఎక్కువ ధరకు యూరియా అమ్మకాలు**

**ఇప్పటికే పలుమార్లు కలెక్టర్ కు ఫిర్యాదు అయినా మారని తీరు**




ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 10 (మేజర్ న్యూస్) : రైతన్నల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటూ అక్రమార్కులు యూరియా అమ్మకాల్లో చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. 266 రూపాయలకు యూరియా కట్టలు అమ్మాల్సి ఉండగా 275 నుండి 280 రూపాయల వరకు విక్రయిస్తూ అక్రమ అర్జనకు పాల్పడుతున్నట్టు కలెక్టర్ కు పి ఎస్ ఎస్ ఉపాధ్యక్షులు ఇంద లాలయ్య మార్చి 3న కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తాడువాయి ప్రాథమిక సహకార సంఘంలో ఆదివాసి గిరిజన రైతులను అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటూ నిధులను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శలు వెల్లివేతున్నాయి. 2022 నుండి సహకార సంఘంలో అక్రమ అమ్మకాల ద్వారా సంఘం అధ్యక్ష కార్యదర్శులు సుమారు 15 లక్షల వరకు అక్రమంగా సంపాదించినట్టు గత మార్చి నెలలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సైతం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తో పాటు మూడు సంవత్సరాల సంఘం బ్యాంకు ఫర్టిలైజర్ ఖాతాని సైతం ఇవ్వడం గమనార్హం. ఒక్కొలారికి 15 వేల రూపాయల చొప్పున ఎక్కువగా వసూలు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా ఫర్టిలైజర్ వ్యాపారుల బ్యాంక్ అకౌంట్ నుండి ఒకే మొత్తం సంఘం అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. రైతుల వద్ద నగదుతో యూరియా బస్తాలు అమ్మకాలు జరిపి బ్యాంకులో జమ చేయాల్సి ఉండగా ఫర్టిలైజర్ దుకాణ ఖాతా నుండి నేరుగా సంఘం అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయడం అవినీతికి నిలువెత్తు నిదర్శనం గా నిలుస్తుందని తెలుస్తుంది. సంఘం గోదాం, కార్యాలయం భవనం నిర్మాణానికి 40 లక్షలతో తీర్మానం చేయగా సదరు తీర్మానాన్ని 90 లక్షలకు పెంచి రికార్డులు సైతం చూపడం లేదంటూ విమర్శించారు. ధాన్యం కొనుగోలు ఖర్చులు బ్యాంకు నుండి డ్రా చేసి ఇన్చార్జిలోకి చెల్లించకుండా సిబ్బంది సొంతం వాడుకున్నారని ఆరోపించారు. సంఘం సభ్యులకు తెలియకుండానే అధ్యక్ష కార్యదర్శులు అవినీతికి పాల్పడుతున్నారంటూ వారు నేరుగా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం సంఘం యొక్క పనితీరుకు అడ్డం పడుతుంది. అయితే సదరు ఫిర్యాదు పై విచారణ చేపట్టేందుకు సీనియర్ ఇన్స్పెక్టర్ రాజేష్ అనే అధికారిని నియమించినప్పటికీ అవినీతి అక్ర మాలు ఆగడం లేదంటూ వాపోతు న్నారు. రుణమాఫీ వచ్చిన తర్వాత తిరిగి రైతులకు లోను ఇచ్చేందుకు, రైతుల వద్ద నుండి కొత్త అకౌంట్ పేరుతో వెయ్యి రూపాయలు, సిబిల్ రిపోర్ట్ పేరుతో మరో 300 రూపాయలు వసూలు చేసి అక్రమాలకు పాటుపడినట్టు రైతులు వాపోతున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమాలపై పూర్తి విచారణ చేపట్టాలని, యూరియా బస్తాలు 266కే అమ్మకాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు వేడుకుంటున్నారు.



**విచారణ జరిపితే అక్రమాలు వెలుగులోకి వస్తాయి ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షులు ఇందారపు లాలయ్య**

తాడ్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎన్నో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, జిల్లా కలెక్టర్ దృష్టిసారించి విచారణ జరిపితే అక్రమాలన్నీ బయటపడతాయని సంఘం ఉపాధ్యక్షులు ఇందారపు లాలయ్య అన్నారు. సూర్యా ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ యూరియా బస్తాలు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని, కొత్త అకౌంట్ పేరుతో, సిబిల్ పేరుతో రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, అంచనాలు పెంచుతూ నాణ్యత లేకుండా గోదాముల నిర్మించి ప్రస్తుత సంఘం దివాలా తీసే స్థితికి నెట్టారని ఆయన ఆరోపించారు. నిర్మాణాలు జరిపి నిధులు లేకుండా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘంలో జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఎన్నోసార్లు ఫిర్యాదు చేశానని కలెక్టర్ స్పందించి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన కోరారు.

**అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు: డిసిఓ సర్దార్ సింగ్**

రైతులకు అధిక ధరకు యూరియా అమ్మకాలు జరిపితే చట్టపరంగా చర్యలు తప్పవని అయితే ఎక్కువ ధరకు అమ్మినట్టు పూర్తిస్థాయిలో ఆధారాలు, సాక్ష్యాలు ఉండాలని డిసిఓ సర్దార్ సింగ్ తెలిపారు. తాడువాయి పిఎసిఎస్ లో యూరియా ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్టు సూర్య ప్రతినిధి డిసిఓ దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన పై విధంగా స్పందించారు. సాక్ష్యాలు లేకుండా అవినీతి ఆరోపణలు చేస్తే ఎలా చెల్లుతాయని తేల్చి చెప్పారు. అయితే విచారణ చేపట్టే అంశంపై ఆయన స్పష్టత ఇవ్వలేదు.



# పాలన అధికారులకు క్లస్టర్ల వారీగా బాధ్యతలు

**మొదటి విడత 100 మంది**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా ఎంపికైన గ్రామ పాలన అధికారులకు క్లస్టర్ల వారీగా బాధ్యతలు కేటాయిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పాలన అధికారులకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం క్లస్టర్ల వారీగా బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారులు పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించి, గ్రామీణాభివృద్ధి దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా 107 మంది జిపి ఓలు ఎంపిక కాగా 100 మంది కౌన్సిలింగ్ కు హాజరయ్యారని 12 మండలాల పరిధిలో క్లస్టర్ల వారిగా అభ్యర్థులు ఇచ్చిన ఐచ్చిక మేరకు ఓపెన్ కౌన్సిలింగ్ నిర్వహించి క్లస్టర్ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ మురళీధర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

**ముఖ్య అతిధులు గా రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య**

**చేతి వృతి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్**

తొర్రూర్ సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని తొర్రూరు పట్టణ కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్, టిఆర్ విఎస్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్యలు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. కార్యక్రమం మండల రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు నిమ్మల సోమయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చేతి వృతి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్ , టిఆర్ విఎస్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ఓ అగ్రగామి యోధురాలు,ఆమె జీవితం విప్లవ కాంతితో నిండిపోయిందని వారు అన్నారు. 1919లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురంలో జన్మించిన ఐలమ్మ, వ్యవసాయం చేస్తూనే ఇస్నూర్ రామచంద్ర రెడ్డి దొరల పెత్తనానికి వ్యతిరేకంగా గళమెత్తారని గుర్తు చేశారు.ఈ భూమి నాది,పంట నాది,దొర ఎవడు తీసుకెళ్లడానికి..? అని దొరలకు ఎదురు తిరిగి రైతాంగానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత ఐలమ్మ అని వారు కొనియాడారు. ఐలమ్మ ఇల్లు పాలకుర్తిలో ఉద్యమ కార్యకలాపాలకు కేంద్రంగా మారిందన్నారు.భర్త, కుమారులు జైలు పాలైనా వెనక్కి తగ్గకుండా కుటుంబాన్ని మొత్తం




ఉద్యమానికి అంకితం చేసిన మహనీయురాలు అని అన్నారు. 1985 సెప్టెంబర్ 10న ఆమె మరణించినా పోరాట స్ఫూర్తి, ఆత్మస్థైర్యం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ అధ్యక్షుడు చింతల మధు, మండల కార్యదర్శి పొడగంటి శేఖర్,పట్టణ కార్యదర్శి చింతల రాజు,పట్టణ ఉపాధ్యక్షుడు ఓరుగంటి ప్రవీణ్,జిల్లా నాయకులు ఓరుగంటి సైదులు,రాపోలు సుదర్శనం,మచ్చ యాక య్య, మండల నాయకులు మడిపెద్ది కార్తీక్,ప్రవీణ్,మచ్చ దేవేందర్,ఓరుగంటి సాగర్,శ్రీను,కృష్ణ, నాగరాజు,సుధాకర్,ప్రజా సంఘాల నాయకులు,పూర్ణ చందర్,ఉపేందర్, బందు నారాయణ, వెంకటాచారి,, దొమ్మటి సోమయ్య, డోనక దర్గయ్య, జమ్మల శ్రీను, చిల్లా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి



మల్హార్, సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రైతాంగ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను రజక సంఘం నాయకులు బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు పావురాల ఓదేలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి తిర్రి సమ్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య, కుంట సదానందం, రజక సంఘం మండల ఉపాధ్యక్షుడు కనుకుల రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి పైడాకుల సమ్మయ్య , నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు పైడాకుల లక్ష్మయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పైడాకుల రాజసమ్మయ్య, గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు పైడాకుల పోచమల్లయ్య, కొడిపుంజుల ఓదేలు, పైడాకుల కిరణ్ సమ్మయ్య రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నవంబర్ 10నుండి 23వరకు

# ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్: ఆర్మీలో చేరేందుకు గత కొన్ని నెలల క్రితం ఆన్లైన్ విధానంలో పరీక్ష నిర్వహించగా అందులో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నవంబర్ 10నుండి 23వ తేదీ వరకూ ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీని ఆర్మీ అధికారులు నిర్వహిస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహణపై ఆర్మీ అధికారులు జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో సమావేశమై ర్యాలీ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ లోని ఆర్మీ రిక్రూట్మెంట్ కల్నల్ సునీల్ యాదవ్ మాట్లాడుతూ ఆర్మీలో అగ్ని వీర్ నియామకాల కోసం గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించినట్లు చెప్పారు. ఈసారి హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్మీలో అగ్నివీర్ ల నియామకాల ఇప్పటికే దరఖాస్తు ఆన్లైన్ విధానంలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 9వేల మంది వరకు అభ్యర్థులు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రన్నింగ్ టెస్ట్ తో పాటు శారీరక సామర్థ్య పరీక్షలు, మెడికల్ టెస్ట్, విద్యార్హతల ధ్రువ పత్రాలను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 10 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటు అందించాలన్నారు. స్టేడియంలో ట్రాక్ తో పాటు బ్యారికేడింగ్, టెంట్లు,





షామియానాలు, విద్యుద్దీపాలు , సీసీ కెమెరాలు, జనరేటర్, మొబైల్ టాయిలెట్స్, తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ బందోబస్తు, మెడికల్ టీం, అగ్నిమాపక, 108 వాహనాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను తెలియజేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ నవంబర్ 10 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని ఆర్మీ అధికారులకు వివరించారు. రాష్ట్రంలో గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించగా ఈ ఏడాదిలో హనుమకొండ జిల్లాలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించే అవకాశం దక్కడంతో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్మీ మేజర్ ప్రకాష్ రాయ్, ఆర్మీ అధికారులు గురు దయాల్ సింగ్, సుభాష్, వి.వి. నాయుడు, వినోద్ కుమార్ శర్మ, మనీష్ కుమార్, ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిఆర్డివో మేన శ్రీను, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, సిపిఓ సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, స్పోర్ట్స్ అధికారి అశోక్ కుమార్, హనుమకొండ ఏసిపి నరసింహారావు, మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం

### దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి

### రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ₹చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కాన్ఫెరెన్స్ హల్ లో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించగా ₹అదనపు కలెక్టర్ బెన్షలోమ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్వివిధ శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.





ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల జిల్లా అభివృద్ధి అధికారి నరసింహ రావు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివ రాజ్ యాదవ్, చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల సంపత్, మనవరాలు శ్వేత, జనగామ జిల్లా టౌన్ రజక సంఘం గౌరవ అధ్యక్షుడు నర్సింహులు, నాయి బ్రాహ్మణ సంఘ కార్యదర్శి అవినాష్, బిసి సంఘం అధ్యక్షుడు వీరస్వామి,బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాయ మల్లేష్,దిశా కమిటీ సభ్యుడు శ్రీనివాస్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# వీరనారి చాకలి ఐలమ్మ కు ఘన నివాళులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10,మేజర్ న్యూస్ (సూర్య): వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అదనపు కలెక్టర్లు, (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి,తదితరులు ఉన్నారు.

### ఇందిరా మహిళా శక్తి భవన

### నిర్మాణ పనులు త్వరగా మొదలు పెట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హసన్పర్తి, సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరగా మొదలు పెట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండల కార్యాలయ సమీపంలోని టీటీడీసీ ప్రాంగణంలో రూ. 5కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు మొదలుపెట్టిన ఇందిరా మహిళా శక్తి భవనం పురోగతిని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారామ్ కలెక్టర్ కు వివరించారు. అక్కడ ఎలాంటి ఇబ్బందులు, నిర్మాణ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారు అనే వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో మట్టి పనులను పూర్తిచేసి పునాది పనులను ప్రారంభిస్తామని ఈఈ ఆత్మారామ్ కలెక్టర్ కు వివరించారు. భవన నిర్మాణ ప్లానింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని అన్నారు. సకాలంలో నిర్మాణ పనులను పూర్తిచే యాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డి ఆర్ డి ఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాసరావు, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ఘనంగా సాకలి ఐలమ్మ వర్ధంతి

జఫర్ గడ్, సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మండలంలోని తమ్మడపల్లి జి, కూనూర్, జఫర్ గడ్ గ్రామాలలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ భూమి భుక్తి కోసం పెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటం మరవలేమన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, షబానా,పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, పార్టీ గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్,మండల నాయకులు కాట సుధాకర్, నల్ల తీగల శ్రీను, టౌన్ కార్యదర్శి సాకి నరసింగం, తాటికాయల రేణుక ,పార్టీ సభ్యులు బంగారు చిరంజీవి, ఎండి అలీమ్ ,సుధాకర్, కుమార్, అనిల్ ,వెంకటేష్ ,దుర్గయ్య ,శ్రీను, ఎండి అప్సర్ ,బాబు ,యాకయ్య,రాయపురం బిక్షపతి, ఎస్కే మున్నా , యాదగిరి సకినాల కొమరన్న ఓరుగంటి కుమారు నాగరాజు చాగంటి శీను రవి రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

### ఇప్పగూడెంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 10,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో చాకలి చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు పోలాస్ పద్మాకర్,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కొలిపాక. భానుచందర్ మాట్లాడుతూ భూమి కొరకు భుక్తి కొరకు వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు విసునూరు దొరను ఎదిరించిన ధీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు.ఆమె పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శనంగా తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి నరేష్, రజకకుల పెద్ద మనుషులు కొలిపాక రఘు రాములు, కొలిపాక వెంకటయ్య, పోలాస్ కొండయ్య, పోలాస్ సాంబయ్య, పోలాస్ కృష్ణయ్య, కొలిపాక వెంకటయ్య, కొలిపాక యాకయ్య, ములుకుంట్ల రాజశేఖర్, కొలిపాక అశోక్, కొలిపాక అనిల్ ,కొలిపాక భాస్కర్, ములుకుంట్ల రవి, శాఖపురం రవి, గ్రామపంచాయతీ కారోబర్ కొడపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఇమ్మానీయేల్ రాజ్



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 10,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మాజీ ఎంపీటీసీ గన్ను నర సింహులు తల్లి గన్ను జయమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా బుధవా రం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా తనయుడు యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్‌జయమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక ,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రడపాక రాజ్ కుమార్ , ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు సింగపురం దయాకర్ , తిరుమలనాథ దేవస్థాన మాజీ వైస్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాల్మన్ రాజు, తాటికొండ సంపత్ , శేఖర్, ప్రతీష్, జోగు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు



కన్నాయిగూడెం, సెప్టెంబర్ 10(మేజర్ న్యూస్ సూర్య): బుధవారం రోజున కన్నాయిగూడెం రైతు వేదిక దగ్గర మన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల(చాకలి ) ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు కన్నాయి గూడెం మండల అధ్యక్షుడు పైడాకుల సమ్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బీసీ జేఏసీ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ముదురుకోళ్ళ భిక్షపతి మరియు ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్ రాజశేఖర్ పాల్గొనడం జరిగింది, పలువురు చిట్యాల (చాకలి) ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ అని భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం నైజం రజాకారుల ఎదిరించి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ యూత్ నాయకులు బొగ్గుల సంతోష్, తొంగలి కిరణ్, రజక సంఘం ఉపాధ్యక్షులు వేములవాడ రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సందీప్, కోశాధికారి ముక్కెర సాయి, వెలిశాల మహేందర్, వేములవాడ శ్రీనివాస్, శ్రీరాముల సాంబయ్య, అంజయ, కల్లూరి నాగయ్య, శ్రీరాముల నాగేశ్వరావు,శ్రీను, మరియు పాఠశాల టీచర్స్ విద్యార్థులు, రజక సంఘం నాయకులు, స్థానిక ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ ను సన్మానించిన శివారెడ్డి పల్లి వాసులు




స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్10,మేజర్ న్యూస్ ( సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి చాగల్లు పరిధిలోని శివారెడ్డి పల్లె వద్ద గల రిక్వెస్ట్ బస్ స్టాప్ దగ్గర హన్మకొండ నుంచి జనగామ వెళ్లే పల్లె వెలుగు బస్సును ఆపాలని కోరుతూ డ్రైవర్, కండక్టర్ లకు గ్రామస్తులు బుధవారం సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ దూర ప్రయాణం చేయాలంటే రోడ్డుపై గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం ఏర్పడుతుందని తెలి పారు. రిక్వెస్ట్ బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపాలని జనగామ డిపో మేనేజర్ కు పలుమార్లు విన్నవించినా ఒక్క బస్సు కూడా ఆపకపోవడం బాధకరమన్నారు.రిక్వెస్ట్ స్టాప్ ఉన్న బస్సులు ఆపకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు న్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.వరంగల్ 1డిపో,జనగామ డిపో మేనేజర్లు వెంటనే స్పందించి రిక్వెస్ట్ బస్ స్టాప్ వద్ద పల్లె వెలుగు బస్సులు ఆగే విధంగా సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ కాంగ్రెస్ నాయకుడు మాది రెడ్డి రాఘవరెడ్డి,కాంగ్రెస్ నాయకుడు చేపూరి ప్రభాకర్, కొలను శిశిధర్ రెడ్డి,గ్రామస్తులు జగన్మోహన్ రెడ్డి,మర్రి యాదగిరి, పగిడిపాటి నర్సింహ రెడ్డి,పూర్ణ చందర్,రాజు,అన్నెం కరుణ,పగిడిపాటి లలిత,అన్నెం రాధ,కిష్టిపాటి విజయ లక్ష్మి,మర్రి రజిత,పులిగిళ్ళ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 28 న పద్మశాలి ప్రతిభా పురస్కార్



వరంగల్ లీగల్: సెప్టెంబర్ 10: మేజర్ న్యూస్ (సూర్య)పద్మశాలి ప్రతిభ పురస్కారాలు ఈ నెల 28 (ఆదివారం) నిర్వహిస్తున్నట్లు పురస్కార కన్వీనర్ గోషికొండ సుధాకర్ బుధవారం తెలిపారు. శివనగర్ లోని పోపా కార్యాలయంలో పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి బిసి ఇంటలెక్చువల్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు,డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ పద్మశాలి విద్యార్థులలో ప్రతిభవంతులకు పురస్కారాలు ఇవ్వడం ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించడం మంచి కార్యక్రమమని కొనియాడారు. పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్ మాట్లాడుతూ ఈ నెల 20 వ తేది వరకు పదవ తరగతి, ఇంటర్, నీట్, ఎంసెట్, జేఈఈ, ఐఐటీ తదితర పరీక్షలలో ఉత్తమ మార్కులు పొందిన పద్మశాలి విద్యార్థినీ, విద్యార్థులు తమ ర్యాంక్ కార్డు, బయోడేటాలను కన్వీనర్ గోసికొండ సుధాకర్ ఫోన్ నెంబర్ కు 93901 22559 పంపించాలన్నారు. పురస్కారం లో విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు, ప్రశంసాపత్రం, మెమెంటో ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆడెపు శ్యామ్, 34 వ డివిజన్ పద్మశాలి అధ్యక్షులు కోడం ప్రతాప్, పెద్దురి పెద్దన్న, వొళ్ళల రమేష్, కుడికాల సుధాకర్, మాటేటి అశోక్, సంతోష్, రాజగోవింద్, బైరీ శ్యామ్, మేరుగు సుభాష్, తుమ్మ రమేష్, గుండేటి సతీష్, చెన్నూరి రమేష్, వంగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



కన్నాయిగూడెం, సెప్టెంబర్ 10(మేజర్ న్యూస్ సూర్య ): బుధవారం రోజున మంత్రివర్యులు సీతక్క మరియు ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఐలాపూర్ గ్రామానికి చెందిన పీర్ల సతీష్ కుమార్ 3వేలు, బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మి 32వేల రూపాయలు, చింతగూడెం గ్రామానికి చెందిన గోస్కుల రంజిత్ 62వేల 500రూపాయలు,లక్ష్మీపురం గ్రామానికి చెందిన బోట సమ్మక్క 29వేల రూపాయలు, తుపాకులగూడెం గ్రామానికి చెందిన పోహెట్టి వంశీ 22వేల 500రూపాయలు,పుల్సే యశోద 18వేల రూపాయలను మండల కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా చెక్కులను అందించడం జరిగింది. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిదరీ సుమన్, పీర్ల భాస్కర్, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సునార్కని సాంబశివ, యూత్ కాంగ్రెస్ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్, బుట్టాయిగూడెం గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు జనగాం వసంతరావు,మండల యూత్ నాయకులు దుర్గం జనార్దన్, కుమ్మరి కుమార్,జనగాం రామ్మూర్తి, కుమ్మరి సడవాలి తదితరులు పాల్గొన్నారు

### వీర నారి ఐలమ్మకు బార్ ప్రతినిధుల ఘన నివాళి



వరంగల్ లీగల్: సెప్టెంబర్ 10: మేజర్ న్యూస్ (సూర్య): వీరనారి అయి లమ్మ వర్ధంతి సందర్భం గా బుధవారం వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ప్రతి నిధులు ఐలమ్మ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ వీరనారి అయిలమ్మ తెలంగాణలో జమీందారుల వేధింపులు, పోలీసు కేసులు, అణచివేతలు ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయలేదని, ఆమె రైతాంగ హక్కుల పోరాటానికి ప్రతీకగా నిలిచి, తెలంగాణ చరిత్రలో సదా చిరస్థాయిగా నిలిచారని, ప్రజా పోరాటాలకు ఎల్లప్పుడూ ఆమె స్ఫూర్తినిస్తూనే ఉంటారన్నారు.వీర నారి ఐలమ్మకు నివాళులు అర్పించిన వారిలో హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త రవి,మహిళా సంయుక్త కార్యదర్శులు రేవూరి శశిరేఖ,నాగేంద్రమణి, కార్యవర్గ సభ్యులు ఇజ్జగిరి సురేష్, సీనియర్ న్యాయవాదులు రాచకట్ల కృష్ణ, నార్లగిరిరామలింగం తదితరులు ఉన్నారు.

# ఏఐ ఆధారిత యాప్ తో ఆత్మహత్యల నివారణ



### ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక యాప్ ప్రారంభం

### ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్

మల్హర్, సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ సందర్భంగా కృత్రిమ మేధస్సు( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) ను ఉపయోగించుకొని హోప్ ఏఐ ఆంటీ సూసైడ్ మెంటల్ హెల్త్ బూట్ అనే ఆప్ ను తెలంగాణ ఐటి హబ్ హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బుధవారం ప్రారంభించినట్లు ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ యాప్ ప్రపంచంలోనే మొదటిదని ఆత్మహత్యలు జరగకుండా నిరోధించడానికి పూర్తి సహాయ సహకారాలు ఇస్తుందని తెలిపారు. ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న వ్యక్తి పూర్తి మానసిక స్థితిని అర్థం చేసుకొని ఆత్మహత్య నిర్ణయాన్ని వాయిదా వేయడానికి అతని యొక్క సమస్యను పూర్తిగా వెన్నంటి ఉండి బాధితులతో మాట్లాడుతూ పరిష్కారం దిశగా ఈ యాప్ పని చేస్తుందని ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు రైతులు మహిళలు తీవ్ర మానసిక ఒత్తిడి లకు లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అలాంటి వారి మానసిక స్థితిని అర్థం చేసుకొని వారి సమస్యకు పరిష్కారాన్ని ఈ కృత్రిమ మేధస్సు యాప్ పనిచేస్తుందని ఈ యాప్ సమాజానికి చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అజ్మీర జంపయ్య. కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ భీముని సారయ్య మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగవెల్లి సంతోష్. భూక్య మోహన్, చుంచుల ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో చాకలి ఐలమ్మ చిత్ర పటాలను ఏర్పాటు చేయాలి



### రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేల్లి ప్రభాకర్

వర్ధన్నపేట సెప్టెంబరు 10 మేజర్ న్యూస్ సూర్య: వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటాలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరెల్లి ప్రభాకర్ కోరారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రజక సంఘం ఆధ్వర్యంలో 40వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వర్ధన్నపేట ఎస్ఐ ఎన్ సాయిబాబు హాజరై సంఘం నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆరెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాదు ఇం దిరా పార్కు వద్ద చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించాలన్నారు. పాలకుర్తి పుట్టల పంపు పొలంలో అమరధామం నిర్మించాలని కోరారు. రాష్ట్రంలో 42లక్షల మంది రజకులు ఉన్నారని 50ఏళ్ల దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొడ్డుపల్లి సాయిలు, లోంక ఐలయ్య, ఎర్రం పెద్ద ఉప్పలయ్య, ఎర్ర యాకయ్య, ఎర్రం చంద్రమౌళి, నారాయణ, పోన్నం ప్రభాకర్, ఎర్రం రంజిత్, గుడికందుల రాజు, సంఘం మండల అధ్యక్షులు ఆరెల్లి వెంకటయ్య, ఓరుగంటి యాకయ్య, సోమయ్య, ఉల్లంగుల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## నాటు కోళ్ల పెంపకం లాభదాయకం



పర్వతగిరి (సెప్టెంబర్ 10) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రం లోమహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా దాదాపు రెండు లక్షల 98,445 రూపాయల తో లబ్ధిదారుడు పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన చెందిన కొల్లూరి నాగరాజు నిర్మించిన నూతన నాటు కోళ్ల పెంపకం షెడ్డు ను బుధవారం పర్వతగిరి ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్, తహసీల్దార్ టి. శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నీరుద్యోగ యువతీ యువత జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.తహసీల్దార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ అన్నారు . మండల కేంద్రానికి చెందిన కొల్లూరు నాగరాజు కోళ్ల పెంపకం షెడ్డును నిర్మించడంలో హార్షం వ్యక్తం చేసారు. ఈజీఎస్ ఏపీవో సిసి సిబ్బందిలకు చేస్తూ గ్రామీణ యువతీ యువకులను మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన నాటు కోళ్ల సతినిర్మానం దగ్గరికి తీసుకొని వచ్చి వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ సుశీల్ కుమార్, సీసీ రాజు, టెక్నికల్ అసిస్టెంట్ స్రవంతి కార్యదర్శి రఘు అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



గణపురం రూరల్ సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కుందూరు పల్లె గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు శెట్టి మధు ప్రమాదవశాత్తు మృతి చెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి శెట్టి మధు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గొల్లపల్లి గ్రామానికి చెందిన గుండా సుమన్ తండ్రి బుచ్చి రాములు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట గణపురం మండలం బిఆర్ఎస్ పార్టీ మోతె కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సన్ లక్ష్మీ నరసింహారావు పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు తోట మానస-శ్రీనివాస్, పెంచాల రవీందర్, చింటూ హాఫిజ్ వాజిత్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతుల ఆందోళన



### పరకాల-హనుమకొండ జాతీయ రహదారి పై రాస్తారోకో

### రెండు కిలో మీటర్ల మేర నిలిచిన వాహనాలు

పరకాల, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్:యూరియా కోసం రైతులు బుధవారం పరకాలలో ఆందోళనకు దిగారు. యూరియా అందక పోవడంతో పంటల పై తీవ్ర ప్రభావం చూపుతుందని దీని వల్ల తీవ్రంగా నష్టపోతామని పేర్కొంటు పరకాల-భూపాలపల్లి జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల ఆందోళన కారణంగా రహదారి పై రెండు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. అత్యవసర పనుల కోసం ప్రయాణిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పరకాల ఎస్ ఐ విఠల్ సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చ చెప్పడంతో రైతులు రాస్తారోకో విరమించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు ,పిఎసిఎస్ సొసైటీ అధికారులు సోమవారం ఉదయం టోకెన్లు పంపిణీ చేసినప్పటికి మూడు రోజులు గడిచినా యూరియా పంపిణీ చేపట్టలేదన్నారు. దీంతో మంగళవారం అర్ధరాత్రి నుండే



వందలాది మంది రైతులు పరకాల రైతు వేదిక వద్దకు చేరుకుని క్యూలైన్లలో చెప్పులు పెట్టి వేచి చూశారు. బుధవారం 7.30 గంటలైనా అధికారులు ఇక్కడికి రాకపోవడంతో రైతులు తీవ్ర అసహనానికి గురయ్యా రు. అగ్రహంతో ఎట్టకేలకు జాతీయ రహదారి పై ధర్నాకు దిగినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం యూరియా ను తక్షణమే అందించి పంటలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.




## పోలీస్ పహరా మధ్య యూరియా టోకెన్ల పంపిణీ

**10 ఎకరాలు ఉన్న రైతుకి రెండు బస్తాలే**

**యూరియా కోసం ఉదయం నుంచి బారులు తీరిన రైతులు**

**1000 మంది రైతులకి 440 యూరియా బస్తాలు**



గీసుగొండ సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్(సూర్య)యూరియా కష్టాలు రైతులను వెంటాడుతూనే ఉన్నాయి.బుధవారం యూరియా కోసం ఉకల్,మచ్చాపూర్, మనుగొండ,అనంతరం గ్రామాలకు చెందిన రైతులు కొనాయి మాకుల రైతు వేదిక వద్దకు పెద్ద ఎత్తున తరలిరావడంతో కిక్కిరిసిపోయింది. ఉదయం 5 గంటల నుంచి రైతులు యూరియా కోసం బారులు తీరారు.వ్యవసాయ శాఖ అధికారులు పోలీసు సిబ్బంది సహకారంతో రైతులకు యూరియా టోకెన్లు పంపిణీ చేశారు.10 ఎకరాలు ఉన్న రైతులకు రెండు యూరియా బస్తాలు ఇవ్వడం ఏంటని అధికారులను ప్రశ్నించారు.క్యూ లైన్లో నిలిచివున్న కొంతమంది రైతులకు యూరియా టోకెన్లు అందకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు.బుధవారం 4 గ్రామాలకు గాను 444 యూరియా బస్తాలు వచ్చాయని ఏవో హరిప్రసాద్ బాబు తెలిపారు.టోకెన్లు పొందిన కొందరి రైతులకు యూరియా అందలేదని,రెండు రోజుల్లో వారికి యూరియా అందిస్తామని అన్నారు

# బీసీల రాజ్యాధికారం కోసం పోరాడుదాం

### బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్

టేకుమట్ల సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : బహుజనులంతా ఏకమై బిసి రాజ్యాధికారం కోసం పోరాడుదాం అని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం టేక్మట్ల మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఈసీ సమావేశం నిర్వహించగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్సిరాం ఆలోచన విధానాన్ని ఆశయాలను ముందుకు కొనసాగించడానికి మిషనరీ పని విధానంతో బహుజన సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లాలో బలోపేతం చేస్తున్నట్లు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం అనేది కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ఆడుతున్న దొంగ నాటకాలని బహుజన సమాజం ,( బీసీ ఎస్సీ,ఎస్టీ ) మైనార్టీ సమాజం అప్రమత్తంగా ఉండాలని పొన్నం బిక్షపతి గౌడ్ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం కాక కలేల్కర్ మొదటి కమిషన్ విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో బీసీలు వెనుకబడి ఉన్నారు. 56 శాతం బీసీలు ఉన్నారు అని ఇచ్చిన రిపోర్టును తుంగలో తొక్కిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారన్నారు. బిందెశ్వర్ ప్రసాద్ మండల కమిషనర్ రిపోర్టు సామాజిక విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలు బీసీలు వెనుకబడి ఉన్నాయని, కమాండల్ యాత్ర బిజెపి ఎల్కే అద్వానీ నాయకత్వంలో బీసీలకు వచ్చిన హక్కులను అడ్డుకున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ బచ్చల రామస్వామి, ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గౌడ్,జిల్లా ఈసీ మెంబర్ కోడెపాక విజయ, నియోజకవర్గ కార్యదర్శి ప్యూలాల భగత్, రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



### బెస్ట్ టీచర్ జీహెచ్ఎం అవార్డు పొందిన కుసుమ రమేష్



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 10,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోప్రదానోపాధ్యాయుడిగా పని చేస్తున్న కుసుమ రమేష్ జనగామ జిల్లా బెస్ట్ టీచర్ జీహెచ్ఎం అవార్డుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి,కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డిఈవో,అడిషనల్ కలెక్టర్ పింకేశ్ కుమార్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు.గత 36 సంవత్సరాలుగా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలో ఉపాధ్యాయుడిగా, ప్రదానోపాధ్యాయుడిగా విద్యార్థులకు సేవలందించిన రమేష్ కు అవార్డు రావడం పట్ల స్టేషన్ ఘనపూర్ మండల ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.తనకు ఈ అవార్డు రావడం పట్ల ప్రధానోపాధ్యాయుడు రమేష్ ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు



### డీవైఎస్ఓ చిర్ర రఘు,ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య

గణపురం రూరల్ సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య, డీవైఎస్ఓ చిర్ర రఘు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ సెక్రటరీ పీడీ కోసరి సరిత ఆధ్వర్యంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి అండర్ 14-17 వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో క్రీడాకారుల ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంఈవో ఉప్పలయ్య, డీవైఎస్ఓ రఘు, ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ జయపాల్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో అవకాశాలు సాధించాలని రఘు ఆకాంక్షించారు. గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇటువంటి క్రీడలు దోహదపడతాయని మాజీ ఎంపీటీసి మోటపోతుల శివశంకర్ గౌడ్ పేర్కొన్నారు. పీడీ కోసరి సరితను హెచ్ఎం దేసు సతీష్ కుమార్ అభినందించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.



విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. క్రీడలు ప్రశాంతంగా జరిగాయి.

# సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

### జిల్లా సంక్షేమ అధికారి రవి

ములుగు రూరల్, సెప్టెంబర్ 10 ( మేజర్ న్యూస్ సూర్య) : సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న చట్టపరమైన సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి రవి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ ఆధ్వర్యంలో బాసాని రాంమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆస్తులు తీసుకుని వారిని నిర్లక్ష్యం చేసే సంతానం పై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకోసం సంబంధిత ప్రాంతీయ ఆర్డిఓ లేదా జిల్లా కలెక్టర్ను సంప్రదించాలని సూచించారు. వృద్ధాప్య దశలో సీనియర్లు సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ అధ్యక్షులు దామెర నర్సయ్య (రిటైర్డ్ డీఎస్పీ) మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ తమ సమస్యల పరిష్కారంలో చురుకుగా ఉండడమే కాకుండా సామాజిక సేవలోనూ ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం కజాంపురం దామోదర్, ఎస్సి, డబ్ల్యూఎ కార్యదర్శి తేరాల యుగంధర్, కొట్టె రాజిరెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ములుగులో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ను ఏర్పాటు చేస్తూ తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా బాసాని రాంమూర్తి, కోకన్వీనర్లుగా డి. వెంకట్ రెడ్డి, బి. చందర్ రావు, జి. సంజీవరావు లను ఎన్నుకున్నారు.




# ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

### పౌష్టికాహారంతో ఆరోగ్యకరమైన సమాజం

### విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ఎక్సైజ్ డి.ఎస్.పి - మురళీధర్



గీసుగొండ సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలని ఎక్సైజ్ డి.ఎస్.పి మురళీధర్ అన్నారు.మండలంలోని వంచనగిరి కేజీబీవీ పాఠశాలలో పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా నష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆద్వర్యంలో పౌష్టికాహారం,రక్తహీనత,క్యాన్సర్ అనే అంశాలపై వైద్యశాఖ సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇదే సందర్భంలో కేజీబీవీ విజిట్ చేయడానికి వచ్చిన ఎక్సైజ్ డి.ఎస్.పి మురళీధర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు సరైన పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని, చెడు వ్యసనాల బారిన పడొద్దు అని సూచించారు.మత్తు పదార్థాల వల్ల జీవితాలు నాశనం అవుతాయని,ప్రతి విద్యార్థి సరియైన మార్గాన్ని ఎంచుకోవాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు గర్వించేలా మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ తాతాజీ,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హిమబిందు,మెడికల్ డిపార్ట్మెంట్ సిహెచ్ఓ కృష్ణార్జున రావు,జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని,జెండర్ స్పెషలిస్ట్ హర్షిత,స్కూల్ ఏఎన్ఎం సౌమ్య, హెల్త్ అసిస్టెంట్ సుజాత,ఆశ,ఏఎన్ఎం,కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన వీరనారి ఐలమ్మ

### ఇంచార్జీ ఎంపీడీఓ రాంమూర్తి



మల్హర్, సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం,తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ తనదైన శైలిలో ధీరత్వాన్ని చాటిన వీరనారి చాకలి ఐలమ్మ అని మల్హర్ ఇంచార్జి ఎంపిడిఓ రాంమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జమీందార్లకు ఎదురేగి ధైర్యంగా పోరాడి భూములు ఆక్రమించేందుకు వచ్చిన దోపిడీ దార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఐలమ్మ సాహసం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని ఆమే పోరాటమే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కొడకండ్ల,సెప్టెంబర్10 మేజర్ న్యూస్.(సూర్య)** కొడకండ్ల మండలం నర్సింగాపురం శివారులో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ద్విచక్ర వాహనదారుడు బుధవారం రోజు ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. పెద్దవంగర, మండలం కాన్వాయ్ గూడెం గ్రామానికి చెందిన రాసాని ఐలయ్య (30) ద్విచక్ర వాహనం మీద వచ్చి తిరిగి వెళ్తున్న సమయంలో నర్సింగాపురం శివారులో ఒక వ్యక్తిని ఢీ కొట్టి అతను కూడా కింద పడటంతో తలకు బలమైన గాయం తాకగా వెంటనే ఎంజీఎం కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందగా కొడకండ్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నటు ఎస్ఐ తెలిపారు.

# ఎర్రజెండా ఎత్తడం అంటే తలెత్తుకొని బ్రతకడమే

## - మోకు కనకా రెడ్డి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 10):-** ఎర్ర జెండా ఎత్తడం అంటే తలెత్తుకొని బతకడమే అని అమరజీవి బొట్టు సంధ్యా గారి సంస్కరణ సభలో మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ బొట్టు సంధ్య ప్రజానాట్యమండలిలో పేదవారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని పాట రూపంలో ప్రజలను ఐక్యం ఐక్యం చేసి ప్రభుత్వాలను ఎండగట్టడంలో ముందు అగ్రభాగంలో ఉండేది బొట్టు సంధ్య అని అన్నారు బొట్టు సంధ్య చిన్న వయసులో ఎర్ర జెండాకు ఆకర్షితులై ప్రజలలో తాను ప్రజా సమస్యల పరిష్కారం కై అనునిత్యం ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీకి కుటుంబానికి అండగా ఉంటూ అకస్మాత్తుగా సంధ్య మరణించడం సిపిఎం పార్టీకి మరియు కుటుంబానికి తీరని లోటు అని అన్నారు ఎర్రజెండా ఉన్నంతకాలం సంధ్య ఉంటుందని సంధ్య ఆశయాలు ముందుకు పోతాయని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రి అహల్య రాపర్తి రాజు మండల కార్యదర్శి బోడ నరేందర్ జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ చంద్ర నాయక్ గ్రామ నాయకులు మతోజు రామచక్కం కాస జగన్ తీరబోయిన కొమురయ్య వైశపోయిన సత్తయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి



**లింగాలఘణపురం సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్(సూర్య):** లింగాలఘణపురం రజక సంఘం ఆధ్వర్యంలో జనగామ లింగాలఘణపురం మండలంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లింగాలఘణపురం మండలం ఎస్ఐ శ్రవణ్ కుమార్ , ఎంపిడిఓ రఘురామ కృష్ణ, రజక సంఘం రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏదనూరి విరన్న . దేవరకొండ శంకరయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంఎంపీ గువ్వల మల్లేశం, రజక సంఘం అధ్యక్షుడు ఎదునూరి నరసింహులు, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మరియు వి.డి.సీ అధ్యక్షుడు బోయిని రమేష్, లింగాలగణపురం మండల కార్యదర్శి శ్రవణ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ శ్రీలత రాజరవీందర్ రెడ్డి, మండల నాయకులు ఎదునూరి నాగరాజు,చెన్నూరి మల్లేశం , చెన్నూరి లింగరాజు, ఎదునూరి శ్రీశైలం, ఎదునూరి నరసింహులు,ఎదునూరి బాలయ్య, అంజయ్య, భద్రయ్య,పద్మ ,శారద , అలివేలు లక్ష్మీ, వీరయ్య, సోమ నరసయ్య, పాడం కృష్ణ , మంతెన కృష్ణ, బిక్షపతి ,పాల్గొన్నారు

# జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్ష చేయించుకోవాలి

## - సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్



**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్(సూర్య):** బస్తి దవాఖాన సిగ్నల్ కాలనీ సబ్ సెంటర్ ఇందిరానగర్ కాలనీ యు పి హెచ్ సి, మహబూబాబాద్ ను పర్యవేక్షించిన సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జ్వరం వచ్చిన వెంటనే రక్త పూతలు తీయించుకోవాలని కోరినారుతీసిన రక్త పూతలను ల్యాబ్ కు పంపించి పరీక్షలు నిర్వహించి డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా పాజిటివ్ అయినట్లయితే వెంటనే చికిత్స అందించాలని కోరినారు అలాగే బస్తీ దావకానకు వచ్చిన ప్రజలకు బిపి మరియు షుగర్ పరీక్షలు కూడా నిర్వహించాలని వారికి నెల నెల మందులను అందజేయాలని కోరినారు ఈ సీజన్లో వచ్చే వ్యాధులకు అన్ని రకాల మందులు జిల్లా స్టోర్స్ నందు ఉన్నట్లు తెలిపినారు ఒకవేళ మందులు స్టాక్ లేనట్లయితే వెంటనే సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ ఉంది తెప్పించుకోవాలని డిస్ట్రిక్ట్ ఫార్మసిస్ట్ గారిని కోరడం జరిగిందని తెలిపారు అలాగే జ్వరం తలనొప్పి ప్పి జలుబు వాటికి ఉచితంగా మందులు అందజేయాలని వారు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫార్మసీ ఆఫీసర్ రామారావు స్టాఫ్ నర్స్ భవాని ఆఫీస్ సబార్డినెట్స్ యూసఫ్ హేమ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి




## - అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మచ్చ ఐలయ్య

**కేసముద్రం,సెప్టెంబర్ 10:** విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మచ్చ ఐలయ్య బుధవారం కేసముద్రం మండలంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఈ మచ్చ ఐలయ్య రైతులతో మాట్లాడుతూ..విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్లకు,మోటార్లకు ఎర్తింగ్ చేసుకోవాలని, ఇంటి దగ్గర సైతం ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు. కోర్కొండపల్లి,మహమూద్ పట్నం, తౌర్య తండా గ్రామపంచాయతీల లోని రైతులకు ఉన్న విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు ఇచ్చారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయి నప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా ఏ ఈ కి సమాచారం అందించా లని కోరారు. విద్యుత్ ప్రమాదాల సమయంలో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించు కోవాలని తెలిపారు. ఇనుగుర్తి సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు, విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బి.శ్రీను లైన్ ఇన్స్పెక్టర్ ఎల్ ఎం యశ్వంత్, ఏ ఎల్ ఎం వేణు, కట్టర్ జామ్లా ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# పద్మాశాలిలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

## - యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్

**కొడకండ్ల సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్.(సూర్య)** జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో టెక్స్ టైల్ పార్క్ మంజూరు జరిగిందని, శిలాఫలకంపై 61.54 కోట్ల నిధులు మంజూరు జరిగినవని శంకుస్థాపన పేరుతో కొడకండ్ల, మండల కేంద్రంలో పద్మాశాలిలను, అమాయకులను చేసివారి ఓట్లు దండుకోవాలనీ, మరోసారిగద్దెనెక్కాలనీ చూస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు. పద్మాశాలీలను మొసంచేయ్యాడానికి మీకు మనస్సు ఎలావచ్చింది దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలను మోసం చేయడంలో వెన్నతో పెట్టిన విద్య వారి మోసాలను గ్రహించి పాలకుర్తినియోజకవర్గం నుండి తరిమికొట్టిన మీకు బుద్ధి రాలేదా అనిఅడుగుతున్నా, నియోజకవర్గ ప్రజలు మీమోసాలను గమనిస్తున్నారు,ఎన్ని జిత్తులు ఆడిన త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లలో ప్రజలుమీకు బుద్ధి చెప్పుతారు. స్థానిక ఎలక్షన్ లలో కాంగ్రెస్ అభ్యర్థులను అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులను గెలుచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవిందర్, యూత్ అధ్యక్షులు దూది మేట్ల యాకేష్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ బత్తుల వెంకన్న,జిల్లా ఎస్సీ సేల్ ఉపాధ్యక్షులు, జక్కుల సంజీవ, టౌన్ యూత్ అధ్యక్షులు గఫూర్, అనిల్, హరిష్, సీనియర్ నాయకులు, నాయినికనకయ్య, బాలాజీ,రమేష్, రాజు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక వీరుల రక్తంలోనుండి పుట్టిన ఎర్రజెండా

**జనగామ టౌన్ సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య** కార్మిక వీరుల రక్తంలోనుండి పుట్టిన ఎర్రజెండా తెలంగాణలో నైజాం రాచరిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా, దోపిడి పీడన వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా,భూమి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎందరో వీరుల అమరత్వంతో ఎర్రజెండా గెలిచింది. దోపిడి పీడన ప్రభుత్వం అంతమయ్యింది. భారతదేశంలో తెలంగాణ విలీనమైంది ఈ ఎర్రజెండా తోనే. అని రాజా రెడ్డి అన్నారు. ఈరోజు జనగామ లోని సిపిఐ జిల్లా కార్యాలయం గోపాల్ రెడ్డి భవన్లో కామ్రేడ్ నల్ల నరసింహులు హాలులో హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ చామకూరి యాకూబు అధ్యక్షతన జరిగిన జనగామ జిల్లా ఆల్ హమాలి యూనియన్స్ ఫెడరేషన్ సమావేశంలో రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ, కార్మిక వర్గం నడిపే కత్తిపెడుతున్న బిజెపి మోడీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితమై ఉద్యమించాలని, నాలుగు కోడ్స్ రద్దయ్యేంతవరకు ఏకధాటిపై నిలబడి ఉద్యమించాలని, హమాలి కార్మికులకు వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆకుల




శ్రీనివాస మాట్లాడుతూ సెప్టెంబర్ 27వ తేదీన నిజామాబాదులో జరుగు మార్కెట్ హమాలి స్వీపర్సు దడువై కార్మికుల రాష్ట్ర మహాసభకు జనగామ నుండి తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. జనగామ జిల్లాలో ఏఐటీయుసి ని మరింత బలోపేతం చేసి కార్మిక శక్తి సామర్థ్య పోరాట ప్రతిమ చాటాలని కోరారు. సమావేశంలో మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పాతూరి సుగుణమ్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సొప్పరి సోమయ్య మా లోతు సీతారాం నాయక్ జిల్లా హమాలీ యూనియన్స్ నాయకులు కేమిడి మల్లయ్య రావుల సదానందంమోటే శ్రీశైలం సుద్దాల యాదగిరిదయ నగేష్ గుండెల్లి రాజు మరి కుక్కల సాయిలుకిష్టయ్య జిల్లా నాయకులు జక్కుల ఐలయ్య సుదర్శన్ శ్రీనివాస్ గోల్కొండ రవి సతీష్ కుమార్ తోట యాదమ్మ, పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**పాలకుర్తి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో మండల బీజేపీ అధ్యక్షుడు మారం రవి కుమార్ చిట్యాల ఐలమ్మ మనుమడు చిట్యాల సంపత్ శ్వేత లతో కలిసి చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ దొరల పెత్తనం ఎదుర్కొని పోరాడిన ధైర్యవంతురాలని ఆయన పేర్కొన్నారు. ఆమె పోరాటం తెలంగాణ గర్వకారణమని, ఐలమ్మ చూపిన మార్గం ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకమని రవి కుమార్ అన్నారు. సమాజంలో ఆమె చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారి ఆలోచనలను ఆచరణలో పెట్టడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు ,వేమునురి శ్రీనివాస్ పాల్గొని నివాళులు అర్పించారు.



# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పాలకుర్తి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య):** రైతాంగ హక్కుల కోసం కష్టాలనెదుర్కొని అణగారిన వర్గాల గౌరవాన్ని నిలబెట్టిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతు హక్కుల కోసం చాకలి ఐలమ్మ గారు సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని,ఆ కాలంలో సమాజంలో ఉన్న అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కొని, భూస్వాముల అణచివేతకు ప్రతిఘటించి చరిత్రలో నిలిచారని,సమానత్వం కోసం చేసిన ఆమె పోరాటం తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి,మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత,పాలకుర్తి ఏఎంసీ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్,మాజీ సొసైటీ చైర్మన్ అద్దూరి రవీందర్ రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య,పార్టీ సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్,మారం శ్రీనివాస్, గోనె మహేందర్ రెడ్డి,ఎండీ సలీమ్, ఎండీ అబ్బాస్ అలీ, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, కత్తుల బిక్షపతి,మహిళా నాయకురాళ్లు,యువజన నాయకులు,పార్టీ శ్రేణులు,ఐలమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ

## - పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి





**పాలకుర్తి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలో ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నర్సింహ రెడ్డి సారథ్యంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా రైతాంగ హక్కుల కోసం పోరాడిన తొలి స్వతంత్ర సమరయోధుల్లో వడ్డే ఓబన్న ఒకరని అన్నారు.వ్యవసాయ భూములపై బ్రిటిష్‌లు విధించిన శిస్తు (పన్నులు) చెల్లించకుండా, ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారు. దేశ స్వేచ్ఛ కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయాలు. యువత ఆయన ఆశయాలను అనుసరించి, దేశభక్తి స్ఫూర్తిని కొనసాగించాలి అని పేర్కొన్నారు.పెద్ద సంఖ్యలో నాయకులు హాజరై వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని స్మరించారు.కార్యక్రమం దేశభక్తి నినాదాలతో సందడిగా సాగి ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో వడ్డే ఓబన్న కుటుంబ సభ్యులు,వడ్డెర సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు స్థానిక ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విప్లవాల పోరాట జ్వాల ఐలమ్మ ..!

**-దొరలను గడగడలాడించిన ధీరురాలు**

**-ప్రతి ఆడబిడ్డ ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకోవాలి**

**-వీరనారి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం**

**-పాలకుర్తిలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జనసైనికులు**

**పాలకుర్తి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య)** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విసునూరు దేశముఖ్ ను నిజాం రాజులను గడగడలాడించిన విప్లవ పోరాట జ్వాలా చాకలి ఐలమ్మ అని పాలకుర్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మేడిద ప్రశాంత్ రెడ్డి అన్నారు.బుధవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెగింపుతో చైతన్యాన్ని రగిలించిన ధీర వనిత ఐలమ్మ అని ఆమె ఆశయాలను కొనసాగించడానికి జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.ప్రతి ఆడబిడ్డ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలుగా తెగువ, ధైర్యం చూపించాలని అన్నారు.జనసేన పార్టీ మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆకుల సైదులు, బండి ప్రశాంత్ గౌడ్, గుండె మనోజ్, రాజు, వంగపెల్లి ఉపేందర్ కళ్యాణ్ పాల్గొన్నారు.



# చరిత్రను హైజాగ్ చేస్తున్న మతతత్వ శక్తులు

**- ఫాసిస్ట్ శక్తులను నిలువరించడమే ఐలమ్మకు నివాళి**

**- ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలి**

**- సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా**

**పాలకుర్తి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య)** వీర తెలంగాణ విప్లవోద్యమ చరిత్రను మతతత్వ శక్తులు వక్రీకరిస్తున్నాయని, చరిత్రను హైజాక్ చేసే పనిలో బూర్జువ పాలక పార్టీలు ఉన్నాయని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, వీరవనిత కామ్రేడ్ కమ్యూనిస్టు ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో అయిలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడుతూ.. వీర తెలంగాణ విప్లవోద్యమానికి నాంది పలికిన వీర వనిత ఐలమ్మ అని, ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి యువతరం కొనసాగించాలని అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో ఎర్రజెండా నీడన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్మించారని తెలిపారు. దొర నీ బాంచన్ కాల్మొక్త అనే రోజుల్లో దొరలకు వ్యతిరేకంగా ఐలమ్మ తిరుగుబాటు చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ కొనసాగించిన భూ పోరాటం భూ సంస్కరణలకు దారి తీసిందని, రాజకీయ ఎజెండాలో భూమి సమస్య ప్రధాన ఎజెండాగా నిలిచిందని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగా మూడు వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని, 10 లక్షల ఎకరాలు భూమి ప్రజలకు పంచబడిందని, 4,000 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. నేడు మతోన్మాద శక్తులు వాస్తవ చరిత్రను మరుగున పడేస్తున్నారని, చరిత్రను మసిపోసి మారేడు కాయ చేసే విధంగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. హిందువులకు ముస్లింలకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ రాజకీయంగా లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎలాంటి సంబంధం లేని పాలకవర్గాల కుట్రలను కుతంత్రాలను ప్రజలు గమనించాలని కోరారు. మతతత్వ శక్తుల ప్రాబల్యం పెరుగుతుందని దానిని నిలువరించడమే అమరవీరులకు నివాళి అని అన్నారు. సాయిధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనని ఇది జగమెరిగిన సత్యం అని ఆయన అన్నారు. అమరవీరుల త్యాగాలను ఎత్తిపెట్టాలని, వారి ఆశయ సాధన కోసం సమరశీల ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత, జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, గాయాల బాబు, రాజు, తూర్పాటి సారయ్య, శివ పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**పాలకుర్తి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 56,06,496 విలువైన చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామని,పేద కుటుంబాల కూతుళ్ల పెళ్లిళ్లకు ఆర్థిక అండగా ఈ పథకం మారిందని,ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇది తోడ్పడుతోందని,అలాగే లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ప్రజల అభ్యున్నతే తమ ప్రధాన లక్ష్యమని,అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి,పాలకుర్తి ఏఎంసీ చైర్మెన్ మంజుల నాయక్,స్థానిక ప్రజాప్రతినిధులు,నియోజక వర్గ పార్టీ నాయకులు,మహిళా నాయకురాళు ,యువజన నాయకులు,అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో ద్వితీయ స్థానం సాధించిన లత





**కేసముద్రం,సెప్టెంబర్ 10:** కేసముద్రం మండలంలోని పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని గుగులోతు లత,"క్వాంటం కంప్యూటింగ్ యుగం ప్రారంభం, అవకాశాలు-సవాళ్లు"అనే అంశంపై మహబూబాబాద్ లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో ద్వితీయ స్థానాన్ని సాధించగా ఇదే కార్యక్రమంలో మరో విద్యార్థిని యాస్మిన్ సుల్తానా పాల్గొని ప్రతిభ చూపినట్లు కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి, పెనుగొండ జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం కాలేరు యాదగిరి తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి, పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ అంజయ్య, డాక్టర్ వి.గురునాధరావు, హుసేన్,వెంకటగిరి సత్యం, రవికుమార్ , భీముడు,శ్రీనివాస్ రావు, కిషన్ ,భాస్కర్, విజయ చందర్,వీరేందర్, భాగ్యలక్ష్మీ లతను అభినందిస్తూ ఆమె కృషి, నైపుణ్యం,విజ్ఞానాన్ని ప్రశంసించారు.గైడ్ టీచర్ గా వ్యవహరించిన డా. వి. గురునాధరావును అభినందించారు.కాళోజీ వాకర్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఉపన్యాస పోటీలో చిట్యాల రమ్య ద్వితీయ బహుమతిని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు నుండి అందుకున్నట్లు ఎంఈఓ కాలేరు యాదగిరి తెలిపారు.గైడ్ టీచర్ గా సత్యం వ్యవహరించారు. ఈ విజయాలు పాఠశాల కు గర్వకారణమని మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి పేర్కొన్నారు.

# నిజాం అరాచక పాలకుల గుండెల్లో సింహస్వప్నము ఐలమ్మ



### - సి పి(ఐ) యం. జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

**పాలకుర్తి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య)** నిజాం ప్రభుత్వం కాలములో దొరలు, భూస్వాములు పేద ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న సందర్భంలో భూమి కొరకు, భుక్తి కొరకు, సాగుభూమి, శ్రామిక విముక్తి కొరకు పోరాటం సాగిస్తున్న సమయములో వీరనారి చాకలి ఐలమ్మ భూస్వాముల, దొరల గుండెల్లో సింహ స్వప్నమై స్వప్నమై వీరోచిత పోరాటం సాగించిందని సిపి(ఐ)ఎం. జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ హయాములో రజాకారుల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సామాన్య ప్రజలపై దొరలు, పెత్తందారులు సాగిస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి అరాచక వాదుల గుండెల్లో సింహ సప్నమై పోరాటం సాగించారని వారన్నారు. ముఖ్యంగా పాలకుర్తి ప్రాంతంలో విసునూరు దొర రామచంద్రారెడ్డి స్థానికంగా అట్టడుగు వర్గాల ప్రజలు దొరల ఎదురుగా చెప్పులు తొడగ కూడదని, దొరల సొంత భూముల్లో నాటు వేసిన తర్వాతనే తమ సొంత పొలాల్లో పనిచేసు కోనాలని హుకుం జారీ చేసేవారని అన్నారు. ఇటువంటి సమయములో ఐలమ్మ ఆంధ్ర మహాసభ లో సభ్యత్వం తీసుకొని వారి ఆగడాలకు వ్యతిరేకంగా సంఘాన్ని కూడగట్టింది. విసునూరు దొర ఎన్ని నిర్బంధాలు పెట్టినను ఆంధ్ర మహాసభ ఎర్రజెండా సహకారంతో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి , మల్లు స్వరాజ్యం వంటి నాయకులతో కలిసి తిరుగుబాటు చేసి బలమైన ఉద్యమం నడిపిందన్నారు. పాలకుర్తి ప్రాంతంలో ప్రారంభమైన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో 4వేల మంది పోరాట యోధులు అమరులైనారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల గ్రామ స్వరాజ్యాలు ఏర్పడి, నిజాం ప్రభుత్వం స్థానిక దొరలు భూస్వాముల గుండెల్లో దడ పుట్టే విధంగా విరోచత పోరాటం సాగించారని పేర్కొన్నారు. వీర తెలంగాణ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కాగా షేక్ బందగి , తాను నాయక్ అమరులయ్యారు అన్నారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య , జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు ఎదునూరి మదార్ ,నాయిని శ్రీను, బేల్లి సంపత్, ముసుకు ఇంద్రారెడ్డి, మాసంపల్లి నాగయ్య, పార్టీ సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, ఐలమ్మ వారసులు చిట్యాల మంజుల, పద్మ వారి కుటుంబ సభ్యులు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, వివిధ ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గొప్ప తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ

### - బి. ఆర్. యస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్

**పాలకుర్తి సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య)** బడుగు బలహీన వర్గాల్లో జన్మించిన చిట్యాల ఐలమ్మ గారు తెలంగాణ సాయుధ పోరాట కాలంలో హక్కుల సాధన కోసం రజాకార్ల దౌర్జన్యాలకు ఎదురుతిరిగి పోరాడిన గొప్ప తెలంగాణ స్వతంత్ర సమరయోధురాలు అని బి. ఆర్. యస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు.చాకలి (చిట్యాల) ఐలమ్మ వర్థంతి సందర్భంగా బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత...పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రజల భూమి హక్కులకోసం పోరాటం చేసిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.చాకలి ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేస్తూ చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కెసిఆర్ పాలనలో పాలకుర్తిలోని మార్కెట్ యార్డ్ కు చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ అని పేరును పెట్టుకోవడం కూడా జరిగిందని అన్నారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి మండల కేంద్రంలో ఐలమ్మ ఆశయాలను బావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకం పోరాట పటిమ ఉండాలనీ ఐలమ్మను ఎంతోగానో గౌరవించుకోవడం జరిగింది.ఐలమ్మ గారు మా పాలకుర్తి గడ్డ పైన జన్మించడం మాకు గొప్ప వరం, మాకు ఎంతో స్ఫూర్తిదాయకం ఎంతో మంది మేధావులు,కవులు జన్మించిన చరిత్ర ఈ పాలకుర్తి గడ్డ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు,పాలకుర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్ రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్ మండల నాయకులు గూడా దామోదర్, బానోత్ యాకుబ్ నాయక్,బానోత్ మహేందర్ నాయక్,ఇమ్మడి ప్రకాష్,కత్తి సైదులు,బానోత్ బాలు నాయక్,జోగు గోపి,తాడేం రవి, బెల్లి యుగేందర్,లాకావత్ సురేష్,కోలా నారాయణ,లా కావత్ నాగరాజు, గాదెపాక శ్రీనివాస్,జలగం అంజయ్య,జిట్టబోయిన కొంరెల్లి, మేరుగు పెద్దాపురం, వేల్పుల సోంనర్సయ్య, గడ్డం హరి పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో రైతుకు గాయాలు



**మరిపెడ,సెప్టెంబర్ 10,మేజర్ న్యూస్(సూర్య):** బైకు అదుపు తప్పి కింద పడి రైతుకు గాయాలు అయిన ఘటన మరిపెడ మండలంలోని పురుషోత్తమయాగూడెం స్టేజీ వద్ద జాతీయ రహదారి 365పై బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..భూక్యా తండ గ్రామపంచాయతీ బోడ తండ కు చెందిన బోడ నర్సింగ్ వ్యవసాయం చేస్తు నివాసం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలోనే యూరియా ఎక్కడ ఇస్తున్నారో తెలుసుకుని క్యూలో ఉండేందుకు తెల్లవారు జామునే బైకుపై బయలు దేరాడు.ఈ క్రమంలో పురుషోత్తమయాగూడెం స్టేజీ వద్ద జాతీయ రహదారి 365పై బైకు అదుపు తప్పి పడ్డాడు.క్షతగాత్రుడిని 108లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఈఎంటీ పటాన్,రవీందర్ తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

### - రజక సంఘ సభ్యులు



**నెల్లికుదురు సెప్టెంబర్10 మేజర్ న్యూస్(సూర్య)** చాకలి ఐలమ్మ పోరాట ప్రతిమను వీరత్వాన్ని ప్రతి ఒక్కరుపునికి పుచ్చుకోవాలనిరజక సంఘ సభ్యులుఅన్నారు.బుధవారంమండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లోమాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,అంబేద్కర్ సెంటర్లోసిపిఎం మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు,మండలంలోని నైనాలలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతివేడుకలలో భాగంగాచాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసిఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో చట్లవెంకన్న, కేతరాజు వీరయ్య,మాదారపుఅశోక్, మధు, వీరయ్య కొమురయ్య,లక్ష్మయ్య, యాకన్న,బత్తిని వెంకన్న, గ్రామ పెద్దలుచాకలి ఐలమ్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ నవీన్ ను సన్మానించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



**కేసముద్రం, సెప్టెంబర్ 10:** కేసముద్రం మండలం, కల్వల గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న (పీ.జీ.టీ) పరిమి నవీన్ ఇటీవల జిల్లా ఉత్తమ అధ్యాపకునిగా అవార్డు స్వీకరించారు. ఈ మేరకు బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ..వృత్తి నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సమాజంలో చక్కని గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గండి శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఆయనను అభినందించారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి తోనే ఇండ్ల పోరాటాలు




**జనగామ టౌన్ సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య** భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విజ్ఞప్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తితో జనగామ జిల్లాలో ఇండ్ల పోరాటం నిర్వహిస్తామని మోపు కనకారెడ్డి అన్నారు జనగామ పట్టణంలో సిపిఎం జిల్లా కార్యాలయంలో చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి బుధవారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్ష వహించగా ముఖ్యఅతిథిగా మోకు కనకా రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ విసునూరు దేశముఖ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలను వ్యతిరేకిస్తూ దగా పడుతున్న పేద ప్రజలకు అండగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నడుం బిగించి తన పంటను కాపాడుటకు నేనెందుకు దేశము గుండాలను ఎదిరిస్తూ సామాజిక వివక్ష అణిచివేతల మీద సమైక్య పోరాటం సాంస్కృతిక పురాణ జీవన ఉద్యమం అన్ని తరగతుల ప్రజలను ఐక్యం చేసి పోరుబాలు నడిపిన వర్గ పోరాటం 3000 గ్రామాలకు ఉద్యమం విస్తరించింది 10 లక్షల ఎకరాల భూమిని రైతాంగం స్వాధీనం చేసుకున్నారు దొరల దగ్గర ఉన్న తాకట్టు భూములను భూమికి చేశారు రుణపత్రాలను రద్దు చేసే గ్రామస్వరాజలను నిర్మించింది ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో కమ్యూనిస్టు నాయకుల పంటతో పంటలను కాపాడుకొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ కీర్తి బావుటగా నిలిచింది పండిన పంటను దోచుకోవడానికి నిజాం నవాబ్ దేశము గుండాలను తిప్పి కొట్టి ఐలమ్మ ప్రజలను చైతన్యం చేసి భూమి కోసం వెట్టిచాకి విముక్తి కోసం పోరాడినటువంటి మహా యోధురాలని కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తితో జనగామ జిల్లా లో ఇండ్ల స్థలాల కోసం పోరాటం నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా నిలబడుతుంది బిజెపి తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ ప్రజలను పెడదోవ పట్టిస్తుంది అని అన్నారు ఆనాడు బిజెపి పార్టీ లేదు కానీ ప్రజా కార్ సీమ పేరుతో యువతను ప్రజలను మాయమాటలు చెబుతూ ఓట్లల్లో గెలవాలని. చూస్తుంది రైతులకు యూరియా ఇవ్వకపోవడం రోజుల తరబడి క్యూ లైన్ లో నిలబడుతూ తిండి తిప్ప లేక పంట బాగా లేక రైతు కంటతడి పెడుతున్నాడు అని అన్నారు ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ధరలను అదుపు చేసి రైతులను ఆదుకోవాలి అని అన్నారు లేకపోతే కేంద్ర ప్రభుత్వానికి ఓ ఈ ప్రజఓలు తగిన 9గుణపాఠం చెప్తారని వారు ఓ అదేవిధంగాఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఉన్నోనికి ఇల్లు పేదవాడికి ఇల్లు ఇవ్వడంలో విఫలమైతుంది కొత్త పెన్షన్ లేదు 6 గ్యారంటీలు అమలు లేదు కాబట్టి ప్రభుత్వం వెంటనే ఐదు గ్యారంటీలు కూడా అమలు చేయాలని అన్నారు లేకపోతే ప్రజలందరినీ ఐక్యం చేసి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు జిల్లా కమిటీ సభ్యులు బోడ నరేంఓదర్ భూక్య చందు నాయక్ ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు బాల్నే నరేష్ వెంకట మల్లయ్య కళ్యాణం లింగం నాయకులు ఎదునూరి మదర్ వెంకటేషు శాఖ కార్యదర్శిలు ఎండి గౌసియా జయ అండాలు బాలమణి మల్లేష్ రాజ్ నాగరాజు స్వామి సత్తయ్య వరలక్ష్మి బండ రమాదేవి ఎర్ర అనిత మమత తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**కేసముద్రం, సెప్టెంబర్ 10:** సీపీఎం పార్టీ కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ (చాకలి) వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం విలేజ్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ..నిజాం నవాబు, రజాకార్ల అండ తో దొరలు దేశముకులు తెలంగాణ పల్లెలపై దోచుకున్నారని,వెట్టి చాకిరి, దోపిడి, దౌర్జన్యా లు పరాకాష్టకు చేరిన సందర్భంగా ఆంధ్ర మహాసభ పిలుపు అందుకొని రైతాంగ సాయుధ పోరాటంలో ఆయుధాలు, ఎర్రజెండా చేతబట్టి, పోరాడిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని,ఆమె పోరాట స్ఫూర్తిని తీసుకొని పాలకవర్గాలు చేస్తున్న రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకుబ్ రెడ్డి, చాగంటి కిషన్, కావటి నరసయ్య, నీరుటి జలంధర్, అల్పుగొండ సావిత్ర, సోమవరపు ఎల్లయ్య, ముద్ర కోళ్ల సారయ్య, గుగులోత్ కేశ్య నాయక్, యాకయ్య పాల్గొన్నారు.

# భీమారంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**హసన్పర్తి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య)** చిట్యాల ఐలమ్మ వర్ధంతి వేడుకలు భీమారంలో బుధవారం జరిగాయి. ఐలమ్మ విగ్రహానికి రైతుబంధు సమితి జిల్లా మాజీ కన్వీనర్ సంగాల విక్టరీబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విక్టరీ బాబు మాట్లాడుతూ.. అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు. నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలించారు. తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ చాటి చెప్పారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు గుంజ సాయికుమార్, భీమారం గ్రామ టిఆర్ఎస్,అధ్యక్షులు రాయగంటి సురేష్,భీమారం గ్రామ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నాతి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ 40 వరంతి వేడుకలు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య** నల్లబెల్లి మండల కేంద్రంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 40 వర్ధంతి కార్యక్రమాన్ని నల్లబెల్లి రజక సంఘం అధ్యక్షుడు రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం డివిజన్ గౌరవ అధ్యక్షులు నాగలి మొగిలి, బీసీ సంఘాల జిల్లా అధ్యక్షులు సిహెచ్ కుమార్ స్వామి, నల్లవెల్లి మాజీ ఎంపీటీసీలు జయరావు వీరస్వామి, మాజీ సర్పంచ్ రాజారాం, బీసీ సంఘాల గ్రామ అధ్యక్షుడు సామల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్తిని మహేష్ ,సిపిఎం పార్టీ మండల నాయకులు బొడిగ సమ్మయ్య, భూష సదయ ,రజక సంఘం మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి అశోక్, నల్లబెల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి వైనాల రాజు ,మండల రజక సంఘం నాయకులు వాయినాల సార మల్లయ్య, జంపయ్య వీరస్వామి, రాయరాకుల రమేష్, జక్కయ్య, వైనాల మధు, లంకాలపల్లి గ్రామ రజక సంఘం నాయకులు మామిళ్ళపల్లి రాజు, పరికి సత్యం, మామిడి బుచ్చయ్య తదితరులు పాల్గొని ఐలమ్మ సేవలను కొనియాడుతూ పూలమాలతో సమర్పించి జోహార్లు అర్పించారు.

# సమాజ నిర్మాతలు మార్గదర్శకులు టీచర్లే



**మొగుల్లపల్లి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య** సమాజ నిర్మాతలు,సమాజానికి మార్గదర్శకులు టీచర్లే అని తహసీల్దార్ జాలి సునీత రెడ్డి,ఎంపిడివో గోడిశాల సురేందర్ అన్నారు.ఎంఈఓ లింగాల కుమారస్వామి ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ టీచర్ల అవార్డు గ్రహీతల సన్మాన కార్యక్రమం బుధవారం ఎంఆర్సి బిల్డింగులో నిర్వహించారు.ముందుగా సరస్వతి దేవి,డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తహసిల్దార్,ఎంపీడీవో,ఎంఈఓ ఆఫీసర్లు మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రుల తరువాత స్థానం టీచర్లదేనని,పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన బోధన అందించే అర్హత కలిగిన టీచర్లు ఉన్నారన్నారు.స్టూడెంట్స్ ఉజ్వల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు టీచర్లు నిలుస్తున్నారని చెప్పారు.విద్యా రంగంలో విశిష్ట సేవలందించిన టీచర్లను గుర్తించి సత్కరించడం మంచి సంస్కృతి అన్నారు.టీచర్ల మోటివేషన్ వల్లే అన్ని శాఖల్లో ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని,టీచర్ల కృషిని అభినందించారు.మండల స్థాయిలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన 10 మంది ఉత్తమ టీచర్లకు శాలువా మెమెంటో,ప్రశంసాపత్రం తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పింగిలి విజయపాల్ రెడ్డి,ఎస్సీ,ఎస్టీ టీచర్ల సంఘం స్టేట్ ప్రెసిడెంట్ విజయభాస్కర్,ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,ఆయా టీచర్ల సంఘాల మండల బాధ్యులు,ఎమ్మార్సీ,సిఆర్పి సిబ్బంది, టీచర్లు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో మాక్ పోలింగ్




**- ఉత్సాహంగా పాల్గొన్న స్టూడెంట్స్**

**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొరికిశాల గ్రామ శివారులోని మోడల్ స్కూల్లో స్టూడెంట్స్కు ప్రజాస్వామ్యంలో ఎలక్షన్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగాపూర్వకంగా స్టూడెంట్స్ తెలుసుకున్నారు. మాక్ పోలింగ్లో ఓటర్లుగా,పోలింగ్ ఆఫీసర్ గా, ఎన్నికల ఏజెంట్ గా,సెక్యూరిటీ సిబ్బంది గా స్టూడెంట్స్ వివిధ పాత్రలు పోషించారు.పోలింగ్ కేంద్రం మాదిరిగానే స్కూల్లో ఒక గదిలో పక్కన ఏర్పాటు చేసి ఓటు వేసే విధానం,ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ( ఈవీఎం ) అలాగే బ్యాలెట్ బాక్స్ లు ఓట్ల సమయంలో ఎలా పనిచేస్తాయో తెలుసుకున్నారు. స్టూడెంట్స్ మాక్ పోలింగ్లో పాల్గొని ఓటు హక్కు ప్రాముఖ్యత ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు నిజాయితీగా ఎన్నికలు జరపడం ఎంత ముఖ్యమో స్వయంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ ప్రిన్సిపల్ తాళ్లపెల్లి రాకేష్ ష్ మాట్లాడుతూ యువత భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి, ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుగ్గా పాల్గొనడానికి ప్రేరణగా మా పోలింగ్ నిలుస్తుందన్నారు. పర్యవేక్షణ ఆఫీసర్లుగా పనిచేసిన స్కూల్ టీచర్లు, మాక్ పోలింగ్ ప్రోగ్రాం సక్సెస్ చేసిన స్టూడెంట్స్ ను ప్రిన్సిపల్ అభినందించారు.




## దొరలను దిక్కరించి పోరాడిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ

**- ప్రిన్సిపాల్ ఆర్ పరశురాములు**





**గూడూరు సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య):** దొరలను దిక్కరించి పోరాడిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని కళాశాల ప్రిన్సిపల్ ఆర్ పరశు రాములు అన్నారు బుధవారం రోజున మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు సినిమా అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్ పరశురాములు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆనాటి పెత్తందారి దొరలను ఎదిరించి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత అని నా ప్రాణం పోయాకని ఈ పంట భూములను దక్కించుకోగలరు అని దొరలను దిక్కరించి పోరాడిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని వర్ణించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల తరపున శ్రీధర్ సింగ్ చాకలి ఐలమ్మకు నివాళులర్పించినారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని కొనియాడుతూ తెలంగాణ ప్రజలందరికీ ఆమె స్ఫూర్తి అని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నిప్పుకనిక చిట్యాల ఐలమ్మ



**బచ్చన్నపేట సెప్టెంబర్ 10మేజర్ న్యూస్ (సూర్య):** బచ్చన్నపేట లోని సిపిఎం కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరురాలు చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ ఆనాడు భూస్వాములకు పెత్తందారుల వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం విరోచితంగా సాగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో విరోచితంగా పోరాడిందని విసునూరు దేశముకు రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలకు వ్యతిరేకిస్తూ దగా పడుతున్న పేద ప్రజలకు అండగా తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నడుంబిగించి తన పంటను కాపాడుటకు దేశముకు గుండాలను ఎదిరిస్తూ సామాజిక వివక్ష అణిచివేత మీద అన్ని తరగతుల ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నడిపిన అటువంటి చరిత్ర చాకలి ఐలమ్మదని ఈ ఐలమ్మ పోరాటస్ఫూర్తితో భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలను ఇళ్ల స్థలాల కోసం పోరాటం నిర్వహిస్తామని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నిలబడుతుందని మరింత ఆమె ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బైర గోని బలరాములు, పార్టీ నాయకులు బోదాసు సుధాకర్,కృష్ణ,రంగారావు, ఐలయ్య,రామయ్య, కొమ్ము శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**నడికుడ సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య :** నడి కూడా పట్టణంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.భూమి కోసం, భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈరోజు నడికూడ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), రజక సంఘ%శీ% అధ్యక్షులు దురిశెట్టి రాజయ్య ,ఉపాధ్యక్షులు గొల్లపెల్లి మహేందర్, కోశాధికారి పోచనపెల్లి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు వైనాల సారయ్య, ఉప్పుల సాయిలు,రజక సంఘం మండల నాయకులు రాసమల్ల మల్లికార్జున్, గుడికంధుల శివ,దురిశెట్టి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహల్ రావు, రజక సంఘం గ్రామ నాయకులు రవి,చంద్రమౌళి,విరస్వామి,సంపత్ విజయ్,మహిళలు లక్ష్మీ, పాల్గొన్నారు.

## రౌతు రమేష్ కు దళిత వీర్ అవార్డు



**హసన్పర్తి, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య)** దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ దళిత వీర్ అవార్డును అందుకున్నారు. దళిత బహుజన ఫ్రంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి అధ్వర్యంలో చుండూర్ దళిత పల్లే వీరుడు కొమ్మర్ల అనిల్ కుమార్ 34 వ వర్దంతి సందర్భంగా పల్లేవీరుల మహెూత్సవం బుధవారం గుంటూరు లో జరిగింది. డాక్టర్ అంబేద్కర్ బావజాలంతో మానవ గౌరవం,సాధికారత కొసం పని చెస్తున్న సామజిక ఉద్యమ నేత రౌతు రమేష్ కు దళిత వీర్ అవార్డును అందజేశారు. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య, మాజీ మంత్రి డొక్కా మాణిక్య ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో లో డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్,డిబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం బాగ్యరావు,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళి



**మరిపెడ,సెప్టెంబర్ 10,మేజర్ న్యూస్(సూర్య):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్థంతిని పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోంలాల్ నాయక్ ఏపీఓ భీమా నాయక్,పంచాయతీ కార్యదర్శి లెనిన్ టెక్నికల్ అసిస్టెంట్ నెహ్రూ,ధర్మయ్య ఎల్లమ్మ,జూనియర్ అసిస్టెంట్ సౌజన్య పంచాయతీ కార్యదర్శిలు లతా ప్రియదర్శిని సరిత విజయ కుమారి,నజియా పాల్గొన్నారు.

# వీరవనిత చాకలి ఐలమ్మ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం



**దేవరుప్పుల సెప్టెంబర్ 10 మెజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలం ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఈ సభకు అధ్యక్షత ఇంటి వెంకట్ రెడ్డి వహించారు. అందులో భాగంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం ఈ దేవరుప్పుల ప్రాంతంలో ధర్మాపురం టాను నాయక్ దర్గా నాయక్ కామారెడ్డిగూడెం షేక్ బందగి కడవెండి దొడ్డి కొమరయ్య నీర్మలనిర్మల కాచం కృష్ణమూర్తి నల్ల నరసింహులు ఈ ప్రాంతంలో ఆ తెలంగాణ రైతన్న సాయుధ పోరాట సందర్భంగా ఈ ప్రాంతంలో పదివేల ఎకరాల భూమిని పంచడం జరిగింది. అలానే ఆ పోరాటం జరుగుతున్న క్రమంలో ఈ ప్రాంతంలో దొరలు జాగీర్దార్లు ఈ ప్రాంతంలో లేకుండా హైదరాబాదు ఉరక జాగారు అప్పుడు ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు విముక్తి జరిగిందని, తెలంగాణ పోరాటం సెప్టెంబర్ 17 రోజున ఈ ప్రాంత ప్రజలు ఈ ప్రాంతంలో మల్లు స్వరాజ్యం భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వం వహించారు. అలాంటి ప్రాంతంలో జాగీర్దార్లు నాటి నుండి నేటి వరకు కూడా ఈ ప్రాంతంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా భూ సమస్యలు ఇప్పటికి కూడా కొనసాగుతా ఉన్నాయి. ఈ సమస్యలన్నిటికీ పాలకవర్గం చిత్త శుద్ధితో పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. అందులో భాగంగా దేవరుప్పుల చౌరస్తా దగ్గర చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కాసర్ల యాదిరెడ్డి రెడ్డిరాజుల నారాయణ ఐలాపురం నరసమ్మ జాటోత్ శీను నాయక్ భీమ్లా నాయక్ గుడిసెల రాములు జాటోత్ చక్రు జాటోత్ చక్రం జాటోత్ కోటిరాం అదిరాం పులసి రాములు తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ విద్యను బోధించండి

## మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ.

**కొత్తగూడ సెప్టెంబర్ 10 (మేజర్ న్యూస్ (సూర్య)** మారుతున్న సామాజిక పరిస్థితుల కనుగుణంగా డిజిటల్ అక్షరాస్యతపై పిల్లలకు అవసరం మేరకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించాలని కొతగూడ మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన రెండవరోజు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని డిజిటల్ అక్షరాస్యతను సంబంధించిన పలు విషయాలపై మాట్లాడారు. సాంకేతిక పరంగా ఎంతో అభివృద్ధిని సాధించి, ఏ.ఐ లాంటి టెక్నాలజీ లోకి అడుగు పెడుతున్న క్రమంలో డిజిటల్ విద్యను విద్యార్థులను పరిచయం చేయడం అత్యవసరమని తెలిపారు. పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమం వీడియోల రూపంలో.. సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ ఆర్ ఎస్ వంద శాతం ప్రతి రోజు చేసేలా చూడాలన్నారు. అలాగే స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ్ రేటింగ్ ప్రతి పాఠశాలను రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు బెస్ట్ ప్రాక్టీసెస్ కు ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సరియా, ఆర్పీలు సువర్ణపాక కృష్ణ, స్రవంతి, రాము,ఉపేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# ఆత్మకూరు పోలీసుల అదుపులో ముగ్గురు జీవిత ఖైదీలు

**- సెంట్రల్ జైలుకు తరలింపు**

**- ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్**

**ఆత్మకూరు సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య):** బుధవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధి లో సిఐ ఆర్ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం తేది 29-08-2025న వరంగల్ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ (ఎఫ్ ఏ సి) వారు లేఖ సంఖ్య సి. పి .డబ్ల్యూ/ సి ఆర్ సి/1833/2025 ద్వారా సమాచారం అందజేసిన ప్రకారం, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు క్రైమ్.నం.22/2006, ఎస్ సి.నం.583/2007 కేసులో దోషులుగా తేలిన ముగ్గురు ఖైదీలు 1) సి.టి.నం.6100 మడిశెట్టి రాజమల్లూ, 2) సిటి.నం.6106 బండి మొగిలి అలియాస్ చంద్రమౌళి, 3) సి టి.నం.6107 మడిశెట్టి రమేష్‌లకు గౌరవ సెకండ్ అదనపు సెషన్స్ న్యాయమూర్తి, వరంగల్ వారు 148 ఆర్/ డబ్ల్యు 149 ఐ పి సి కింద 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 302 ఆర్/ డబ్ల్యూ 149 ఐ పి సి కింద జీవిత ఖైదు మరియు రూ.500/- జరిమానా విధించారు. జరిమానా చెల్లించలేకపోతే 3 నెలల సాధారణ కారాగార శిక్ష కూడా విధించారు.అట్టి ముగ్గురు ఖైదీలు 23-08-2013న జైలు ప్రవేశించారు. అనంతరం బెయిల్ మీద విడుదలై, తెలంగాణ హైకోర్టు, హైదరాబాద్ నందు అప్పీలు దాఖలు చేశారు. హైకోర్టు తేది 14-10-2022న ఇచ్చిన తీర్పులో, సెషన్స్ కోర్టు ఇచ్చిన శిక్షను సమర్థిస్తూ, దోషి తీర్పును నిర్ధారించింది. అయినప్పటికీ ఖైదీలు తిరిగి జైలుకు వెళ్లకపోవడంతో వారిని అరెస్ట్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.ఈ క్రమంలో, తేది 09-09-2025న ఆత్మకూరు పోలీసులు వారి గ్రామాలకు వెళ్లి మధ్యాహ్నం 12 గంటలకు వారిని వారి నివాసాల్లో పట్టుకొని, మధ్యాహ్నం 1 గంటలకు పోలీస్ స్టేషన్ ఆత్మకూరుకు తీసుకువచ్చి, గౌరవ న్యాయస్థాన ఆదేశాల మేరకు సెంట్రల్ జైలుకు తరలించారు.

# నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ

**- రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి**



**దేవరుప్పుల సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ తొలి భూ పోరాట వనిత, నిజాం రజాకార్లకు అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని రజక సంఘం దేవరుప్పుల మండల అధ్యక్షుడు రెడ్డిరాజుల రమేష్ అన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని రజక సంఘ భవనం ఆవరణలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు. నిజాం రజాకార్ల నిరంకుశ పాలనలో వెట్టి చాకిరితో మగ్గిపోయిన బతుకులను బాగు చేయడానికి, బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు ఆమె చేపట్టిన ఉద్యమం అణచివేతను ప్రశ్నించేలా ప్రజలలో చైతన్యం తీసుకుని వచ్చిందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్నారు. ఐలమ్మ పోరాట పటిమ, ధైర్యాన్ని ఆసరాగా చేసుకుని రజకులమంతా ముందుకు వెళ్తున్నానని తెలిపారు. ఐలమ్మ పేరు ప్రఖ్యాతలు కండంతరాలు దాటడం రజక సామాజిక వర్గానికి ఎంతో గర్వకారణం, ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రెడ్డిరాజుల నారాయణ ముఖ్య సలహాదారులు బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల కొండయ్య సోమయ్య నరసయ్య రమేష్ జయమ్మ ఆగమ్మ దాసగోని ఉమా దాసగోని అంజయ్య బాబు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగాం రాజును పరామర్శించిన నల్ల శ్రీరాములు



**దేవరుప్పుల సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు గ్రామానికి చెందిన జనగాం రాజు అనారోగ్య కారణంతో జనగామ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అతని దగ్గరకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి కుదుటపడే వరకు తగు జాగ్రత్తలు వహించాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మొగుళ్ల హరీష్ వాసర్ల అశోక్ అనగాని తిరుమలేష్ కూడా పాల్గొని, బాధితునికి ధైర్యాన్ని అందించారు.

## కందుల లక్ష్మికి నివాళులు కుటుంబానికి పరామర్శ





**దేవరుప్పుల సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన కందుల లక్ష్మి అనారోగ్యంతో మరణించగా బుధవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేరువేరుగా లక్ష్మీ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ ముఖ్య నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

**- వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించిన వ్యక్తి చాకలి ఐలమ్మ**

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్**



**పెద్దవంగర, సెప్టెంబర్ 10 (సూర్య న్యూస్)** బడుగు బలహీన వర్గాల ప్రజలకు వెట్టిచాకిరి నుంచి విముక్తి కలిగించిన ఏకైక వ్యక్తి చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా పోరాటమే జీవితంగా భావించి పీడిత ప్రజలకు వెట్టి చాకిరి నుంచి విముక్తిని కలిగించిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**బచ్చన్నపేట సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య:** బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతిని ఘనంగా నిర్వహింరు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షుడు మామిడాల ప్రభాకర్, మామిడాల లక్ష్మణ్, మామిడాల చెన్నయ్య, మామిడాల ఎల్లయ్య, పాండ్యాల బిక్షపతి, మామిడాల నరసింహులు, మామిడాల యాకయ్య, మామిడాల దుర్గాప్రసాద్, మామిడాల భాస్కర్, సిపిఎం గ్రామ శాఖ వారు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ పూర్తి





**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 మెజర్ న్యూస్ సూర్య:** చెన్నారావుపేట మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీల్లో బుధవారం ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి న ఓటర్ లిస్టులు మరియు పోలింగ్ కేంద్రాలను ఫైనల్ పబ్లికేషన్ ను మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీవాణి మరియు అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులతో ప్రదర్శించడం జరిగింది..

# బిసి మేలుకో నీరాజ్యం ఏలుకో

**- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు**



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య,** తెలంగాణ వీరనారి చిట్యాల(చాకలి) ఐలమ్మ అందించిన పోరాట స్ఫూర్తితో మేల్కొని చైతన్యంతో సంఘటితంగా పోరాడి రాజ్యాధికారాన్ని సాధించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. బుధవారము వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో 40వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి దొరల భూస్వాముల దోపిడీకి, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎట్టి చాకిరికి వ్యతిరేకంగా దున్నేవాడికే భూమికోసం సామాజిక న్యాయం కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికే చాటిన నిప్పు కణిక ఐలమ్మ అని కొనియాడారు. ఆ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులైనారని 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. నిజామ్ రాచరిక వ్యవస్థ అంతమై హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనమై 77 సంవత్సరాలు కావస్తున్నా భూమి సమస్య ఉపాధి సమస్య కుల వివక్ష పోలేదని, దోపిడి వ్యవస్థ అంతం కాలేదని రాజ్యాధికారం నయా భూస్వామ్య పెట్టుబడి దారి అగ్ర కులాల చేతిలో బందీ అయిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల ప్రజలందరు ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం సమసమాజం కోసం పోరాడమే ఆమెకు నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదని వెంకట్రాములు అన్నారు. సిపిఐ వరంగల్ మండల కార్యదర్శి గుండె బద్రి,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వలబోజు వెంకన్న, బుస్స రవీందర్ ,పరికిరాల రమేష్,రహేల సుధీర్ దస్రూ సాంబయ్య, మహేష్ ,శ్వేత ,రాజేష్, లడ్డు సునీల్ ,ఆనంద్, స్వాతి పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 10(మేజర్ న్యూస్ సూర్య):** అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో బుధవారం అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్ ను పట్టుకొని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు ట్రాక్టర్ డ్రైవర్ వల్లెపు శేఖర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**గార్ల సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ ( సూర్య )** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి ని చాకలి సంఘం అధ్వర్యంలో బుధవారం స్థానిక మంగపతిరావు భవనం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో చాకలి కుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొండపల్లి సత్యం, రాసూరి నరేష్,నాయకులు కొండపల్లి శంకర్, కొండపల్లి సంపత్, కొండపల్లి శ్రీను, జిల్లా నాగరాజు, అక్కినపల్లి కృష్ణ, యడపల్లి ఉపేందర్ శ్రీను నాగలక్ష్మి తదితరులు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**కొత్తగూడ, సెప్టెంబర్ 10 (మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడ, గంగారం ఉమ్మడి మండలంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పర్యటించారు. కొత్తగూడ పోగుళ్లపల్లి, ఎదుళ్లపల్లి, గంగారం మండలంలోని మర్రిగూడెం గ్రామాల్లో పర్యటించి యూరియా పంపిణీ కేంద్రాలపై తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. అందరికి యూరియా అందుతుందని, రైతులు కంగారు పడాల్సిన అవసరం లేదని ఎస్పీ భరోసా ఇచ్చారు.రైతులకు క్రమ పద్ధతిలో అందరికి యూరియా అందే విధంగా చూడాలని ఏఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి ప్రతాప్, గూడూరు సిఐ సూర్య ప్రకాష్, కొత్తగూడ ఎస్ ఐ రాజ్ కుమార్, అనిల్ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ కు ఘనమైన నివాళి

**- నీరుకుళ్ళ గ్రామంలో రజక సంఘాల ఐక్యతకు ప్రతీకగా కార్యక్రమం**



**ఆత్మకూరు సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య):** ఆత్మకూర్ మండలం నీ రుకుళ్ళ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నివాలలను ఆదివారం రజక సంఘం నాయకులు దురిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమాజ అభ్యున్నతికి పోరాడిన మహనీయురాలైన చాకలి ఐలమ్మ స్ఫూర్తిని చాటుతూ గ్రామస్థులు, రజక సంఘ నాయకులు కలిసి కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా దురిశెట్టి రాంబాబు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవితం సమాజంలోని వెనుకబడిన వర్గాల హక్కుల కోసం నడిచిన పోరాటాలకు చిహ్నమని, ఆమె ఆదర్శాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం కుల పెద్దలు కొత్త పెల్లి సారంగపాణి, పరికిరాల సారంగం, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గిరిశెట్టి శ్రవణ్, శనిగరపు వీరన్న, గొల్లపల్లి అశోక్, గొల్లపెల్లి శ్రీను, పరికిరాల సాంబయ్య, దురిశెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులు డాక్టర్ కోటేశ్వర్, అర్షం మధుకర్ బి ఆర్ ఎస్వి నాయకుల తో పాటు గ్రామ పెద్దలు, యువకులు భారీ సంఖ్యలో హాజరై ఐక్యతను చాటారు.

## విశ్రాంత ఉద్యోగి పార్థివదేహానికి నివాళులర్పించిన పల్లా సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రచ్చ ఎల్లప్పు తండ్రి రచ్చ మల్లయ్య (74) ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు బుధవారం మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి. ఉద్యోగరీత్యా వారి సేవలు వెలకట్టలేనివని, ఎంతో మంది ఆదరభిమానాలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నర్సింహులు మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్ సీనియర్ నాయకులు కత్తుల సోమిరెడ్డి కూతాటి నరసింహులు మేకపోతుల రవి నోముల వీరన్న గడ్డం రాజు వడ్లకొండ పద్మయ్య గౌడ్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా

# నూతన అధ్యక్షులు పాటుపడాలి



**- మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన రమేష్**

**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య :** చెన్నారావుపేట మండలం ఎల్లయగూడెం గ్రామం లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పాల్గొని ...ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఎల్లాయగూడెం గ్రామ అధ్యక్షులుగా భాష బోయిన రమేష్ గౌరవ అధ్యక్షులుగా జినుకల కనకమల్లువర్కింగ్ ప్రెసిడెంట్లు గా మంగిడి సాంబయ్య , కర్రె కుమార స్వామి ఉపాధ్యక్షులుగాలి మంచాల సారయ్య, పానుగంటి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శిగాఎదరబోయిన భద్రయ్యకార్యదర్శిగాబొమ్మెర కుమారస్వామిసహాయ కార్యదర్శిగా టేకుల బాబుకోశాధికారిగా అర్కాల సారయ్యయూత్ ప్రెసిడెంట్ గా సౌరపు సాంబరాజు యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రే కరుణాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అనంతరం అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు,మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాస్కర్ మాజీ ఎంపిటిసి రమ బాయి మైబుసింగ్ రాథోడ్,, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్ మండల కోశాధికారి చిప్ప లక్ష్మణ్16 చింతల గ్రామ అధ్యక్షుడు బాణోత్ రమేష్ నాయక్ బాషబోయిన భిక్షపతి చిప్ప ఈశ్వర్ పానుగంటి యాకయ్య గంధం బుచ్చిరాములు, వీరన్న, చక్ర పాణి బొందయ్య, లక్ష్మి, నర్సు, మహేందర్ జనార్దన్,, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, నర్సయ్య,లచ్చులు, రవి,వంశీ యాదగిరి, ఐలుమల్లు,అశోక్, మాజీ వార్డ్ మెంబర్ మంచోజు వెంకన్న,చిప్ప యాదగిరి, చిప్ప వెంకన్న వెంకన్న, కాలేపాక ఎల్లస్వామి, చిప్ప విష్ణు, దాసరి రాజు,రూపిక సుమన్ తదితరులు పాల్గొన్నారు..



# వీరనారి ఐలమ్మ నేటి యువతకు స్ఫూర్తి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్**

**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఉప్పరపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట విల్లంబై, అలుపెరుగని ఆయుధమై, కదిలిన ధీరవనిత ఐలమ్మ అని అన్నారు, దొర గాడి గుండెలపై సింహ స్వప్నమై, గర్జించిన విప్లవ మూర్తి. మహిళా చైతన్య స్ఫూర్తి. నిరంతరం మార్పు కోసం పని చేసి తెలంగాణ ప్రజలకు ఆదర్శమైన వ్యక్తి ఒక ఉన్నతమైన ఆశయాల కోసం ఉద్యమిస్తున్నా ఎంతోమందికి ప్రేరణగా నిలిచిన వారు ఐలమ్మ. , కార్మిక, కర్షక పోరాటాలకు పురుడు పోస్తున్న కాలంలో, రైతులంతా సంఘటితమై ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుల నాయకత్వం అండతో కదులుతున్న సందర్భంలో, దొర అహంకారానికి, అరాచకాలను అడ్డుకొని విముక్తి కలిగించాలని సాయుధ పోరాటానికి నడుము కట్టి, తుపాకి చేతబట్టి నడిచిన వీరనారి. సాయుధ పోరాట చరిత్రలో వారి ప్రస్థానం చీరాస్మరణీయం అని కొనిఆడారు .ఈ కార్యక్రమం లో సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు ఏనుగుతల నరేష్, కుక్కల రాజు, బోయిని నాగరాజు,గుళ్ళపల్లి స్వామి, కుక్కల రాజు, పెరుమళ్ళ మల్లారెడ్డి, గుళ్ళపల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు



## ప్రజాస్వామ్య స్థితిగతులను మార్చేది ఉపాధ్యాయులె

**-జనసేన మండల పార్టీ అధ్యక్షుడు దేశెట్టి వెంకటేష్**



**పెద్దవంగర, సెప్టెంబర్ 10, (సూర్య న్యూస్)** సృష్టిలో ప్రజాస్వామ్యం యొక్క స్థితిగతులను మార్చేది ఉపాధ్యాయులకు మాత్రమే సాధ్యమని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు దేశెట్టి వెంకటేష్ అన్నారు. సెప్టెంబర్ 5 గురుపూజోత్సవం పురస్కరించుకొని బుధవారం రోజున చిట్యాల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను జనసేన పార్టీ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు మాత్రమేనని, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, జి.యాకయ్య, వందేమాతరం ఫౌండేషన్ చిట్యాల అధ్యక్షుడు మొగులగాని శ్రీనివాస్, వల్లపు లావణ్య, దాసరి స్వాతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చర్యలు చేపట్టాలి

**- తహసిల్దార్ చందా నరేష్**

**- అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు**



**నెల్లికుదురు సెప్టెంబర్10 మేజర్ న్యూస్(సూర్య)** రైతులకు ఇబ్బంది కలగకుండాఅవసరాలను బట్టి యూరియా పంపిణీ చేయడంలోచర్యలు చేపట్టాలని తాసిల్దార్ చందానరేష్ అన్నారు.బుధవారంమండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోతాసిల్దార్ అధ్యక్షతన స్టేషన్ హౌస్ఆఫీసర్ చిర్ర రమేష్ బాబు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఫాక్స్ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం తాసిల్దార్ నరేష్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా ఎరువుల సరఫరా సమయానికి జరిగేలా,రైతుల అవసరాలను బట్టి యూరియా పంపిణిలోచర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ సీఈఓ కత్తుల వెంకన్న,ఏ ఈఓలు ప్రవీణ్ కుమార్, మణికంఠ, ప్రతిభ, పిఎసిఎస్ సిబ్బంది గండి వెంకన్న, పడాలపూర్ణ, వల్లపునాగరాజు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం మండల అధ్యక్షురాలిగా గంగిడి కవిత



**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 మెజర్ న్యూస్ సూర్య..** బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం నర్సంపేట డివిజన్ ఇంచార్జ్ నర్మేట యాదగిరి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర రావు ఆధ్వర్యంలో చెన్నారావు పేట నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింది. మండల అధ్యక్షురాలి గా గంగిడి కవిత, ఉపాధ్యక్షులు కత్తి స్వామి, ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీను,మండల కన్వీనర్ బండి పద్మ,మండల ముఖ్యదారులు, ఓరుగంటి కట్టయ్య,మంజుల చెన్నారావుపేట గ్రామ అధ్యక్షులు తీగల అశోక్ కుమార్, లింగగిరి గ్రామ అధ్యక్షుడు పాలకుర్తి వెంకన్న,ఖాదర్ పేట గ్రామ అధ్యక్షులు అరిగెల కుమారస్వామి, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి చిరంజీవి, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రవి,కిరణ్ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, కొమ్ముల దిలీప్,ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సునీత,ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కారు స్వామి, నాయకులు సాదు నర్సింహారావు, బాబు,మర్రి మంజుల, కుసుమ ఆమని సుధా , పాల్గొన్నారు

## జియావుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన దూడ శ్రీకాంత్



**కమలాపూర్ సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య :-** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన జియావుద్దీన్ కుటుంబాన్ని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. జియావుద్దీన్ పిల్లల భవిష్యత్తు కోసం ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక సహకారం అందించేలా కృషి చేస్తానని చెప్పారు. అనంతరం 50 కిలోల బియ్యాన్ని ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో రిక్కల నారాయణరెడ్డి, గట్టు శ్రీధర్, ఇనుగాల బిక్షపతి, ఎన్ ఎస్ యు ఐ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు బోయిని హనుమాన్ ప్రసాద్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుమ్మరి ప్రశాంత్, ఇనుగాల సారంగపాణి, మాట్ల రాజేష్, శనిగరపు దినేష్, మెరుగు గణేష్, కొలిపాక కార్తీక్, ఎరుకల రాజు, సల్పాల తిరుపతి, బండి రాజేష్, ఇనుగాల రాజు, బెనర్జీ, అఖిల్, కృష్ణ, కార్తీక్, కొండపాక రవి, పులి తిరుపతి, ఇనుగాల కాళీ, తోట సురేష్, రిక్కల శివయ్య, తుమ్మల రాజేష్, అనిల్,ఉమర్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.